VISALAANDHRA VIJAYAWADA, PHONE: No: 376

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ * 12 ఫిబ్రవరి 1960 * శుక్రవారం [సంచిక 302

4 పేజీలు 6 పయిసలు రిజిస్టర్డు నెం A- 193

700545

DEPT OF INFORM... & PUBLIC REL... GOVT OF ANDH... NEWS...

బెంగాల్లో బియ్యంధర పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

ఒరిస్సా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలను కలిపి ఒకే ఆహారమండలంగా ఏర్పరచిన తర్వాత పశ్చిమబెంగాల్‌లో బియ్యంధర క్షీణించుకు రెండురూపాయలు పెరిగిందని రాజ్యసభలో ఆహార ఉపమంత్రి శ్రీ ఎ ఎం థామస్ చెప్పారు

లక్నవరం ప్రాజెక్టుకు విమానంపై సర్వే

హైదరాబాద్, ఫిబ్రవరి 11

కర్నూలుజిల్లాలో 84 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించాలని తలపెట్టిన శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు స్థలాన్ని విమానం పైనుంచి పరిశీలించడానికి ఏర్పాట్లన్నీ పూర్తిఅయ్యాయని ప్రణాళికా మంత్రి శ్రీ ఎడతల రంగారెడ్డి శాసనసభ విలేఖరులతో చెప్పారు ఈప్రాజెక్టు 5 లక్షల కిలోవాట్ల విద్యుత్తును సప్లయి చేస్తుంది ఈ సర్వేఖర్చు లక్షా 94 వేల రూపాయలవుతుంది

భారత దేశానికి సోవియట్ ప్రధాని కృశ్చేవ్ రాక

ఢిల్లీలో బ్రహ్మాండమైన సుస్వాగతం-రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతులు ఎదుర్కోలు

పాలం విమానాశ్రయంలో భూతల, వైమానిక దళాలచే సైనిక వందనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ నేటి ఉదయం సరిగ్గా 10 గంటల 50 నిముషాలకు ఢిల్లీకి చేరగానే ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం లభించింది

సోవియట్ ప్రధానిని తీసుకొనివచ్చిన బ్రహ్మాండమైన టుపోలెవ్-జెట్ ఇల్యూషిన్-18 విమానం పాలం విమానాశ్రయంలో ఆగడంతోటే అక్కడ చేరిన అనేకవేలమంది ప్రజలు జేజేలు కొట్టి ప్రధాని కృశ్చేవ్‌కు స్వాగతమిచ్చారు

ప్రజా సమూహం చేసిన హర్షధ్వానాలను అందుకొన్న ప్రధాని కృశ్చేవ్ విమానం మెట్లు దిగుతూండగా వారి గౌరవార్థం 21 శతఘ్నులు ప్రేలాయి.

ప్రప్రథమంగా రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఎదురేగి ప్రధాని కృశ్చేవ్‌తో కరచాలనం చేశారు ఆ పిమ్మట ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ స్వాగతమిచ్చారు

ఈ స్వాగత కార్యక్రమం జరుగుతున్న సమయంలోనే ప్రధాని కృశ్చేవ్ ఎక్కి వచ్చిన విమానానికి ఎదురేగి ఢిల్లీకి కానుకేకదానికి వెళ్ళిన 18 భారత జెట్ విమానాల రెక్కలమంచి వందనమాచరించి విమానాశ్రయం నుండి వైదొలగాయి

ఢిల్లీ మేయరు శ్రీ త్రిలోక్‌చంద్ కర్మ సోవియట్ ప్రధానికి పూలమాలలంకృతులను గావించారు పిమ్మట ప్రధాని నెహ్రూ తమ మంత్రిమండలి సభ్యులను ప్రధాని కృశ్చేవ్‌కు పరిచయంచేశారు

ఆ తర్వాత రష్యాప్రధానిగౌరవార్థం భారత సైనిక బలగాలకు చెందిన భూతల, వైమానిక, నావికా శాఖలకు ప్రాతినిధ్యం వహించే 150 మంది సమర్పించిన సైనిక వందనాన్ని ప్రధాని కృశ్చేవ్ స్వీకరించారు

ఇందుకోసమై చక్కగా అలంకరించిన వేదికపైనుండి ప్రధాని కృశ్చేవ్ వందన స్వీకారం చేస్తున్న సమయంలో సోవియట్ భారత దేశాల జాతీయ గీతాలను ఆలాపించారు

ప్రధాని నెహ్రూ వెంటరాగా ప్రధాని కృశ్చేవ్ వివిధ దేశాల దౌత్యవర్గాలు చేరియున్న ఆవరణలోకి వెళ్లి వారి పరిచయం పొందారు

తర్వాత ఆ విమానాశ్రయంలో ఏర్పాటైన వివిధ ఆవరణలవద్దకు పోయి ప్రధాని కృశ్చేవ్ అందరి అభివాదాలను అందుకొంటుండగా అక్కడ చేరిన ప్రజాసమూహం మిన్నుముట్టేలాగ హర్షధ్వానాలు చేశారు

విమానాశ్రయంలో యీ స్వాగతోత్సవం 40 నిముషాలపాటు జరిగింది

తర్వాత సరిగ్గా 20 నిముషాల తక్షుత 12 గంటలకు ప్రధాని కృశ్చేవ్ సపరివారంగా బయలుదేరి 18 మైళ్ళ దూరానవున్న రాష్ట్రపతి భవనానికి తరలివెళ్ళారు

ముందున్న ప్రధాని కృశ్చేవ్ వారులో వారికి ఇరువైపుల రాష్ట్రపతి, ప్రధాని నెహ్రూలు కూర్చున్నారు

ప్రధానికృశ్చేవ్‌ను పూలమాలలతో ముంచెత్తారు వారి పాడవునా పువ్వుగుచ్చాలు, గులాబిరేకులంచల్లి పౌరులు తమ ఆదరాభిమానాలను వ్యక్తపరిచారు

విమానాశ్రయంలో స్వాగతమిచ్చినప్పుడు రాష్ట్రపతి హిందీలో మాట్లాడారు దానికి ప్రధాని కృశ్చేవ్ రష్యన్ భాషలో సమాధానమిచ్చారు దానిని హిందీలోకి తర్జుమాచేశారు

సోవియట్ ప్రధానికి భారత కమ్యూనిస్టుపార్టీ స్వాగతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడిక్కడకు రానున్న సందర్భంలో భారత కమ్యూనిస్టుపార్టీ ఆయనకు సుస్వాగతం పలుకుతూ ఒక ప్రకటన చేసింది

కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ చేసిన ప్రకటన ఈ విధంగాఉంది

"సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ప్రస్తుత పర్యటన, ప్రధానినెహ్రూతో ఆయన సంభాషణలు ఉభయదేశాల స్నేహాన్ని మరింత బలపరచడానికీ, ప్రపంచశాంతి ప్రయోజనాల నిమిత్తం ఉభయదేశాలమధ్య మరింత సహకారం పెంపొందించడానికి తోడ్పడతాయి.

భారత - సోవియట్ దేశాలమధ్య ఆనాటికానాడు అభివృద్ధిపొందుతున్న స్నేహ, సహకారాలను మరింత ఎక్కువ చేయడంలో ప్రధాని నెహ్రూతో కలిసి ప్రధాని కృశ్చేవ్ ఎంతో ఉదాత్తమైన, ఉన్నతమైన పాత్రను నిర్వహించారు ఇటీవలచరిత్రలో అత్యంత ప్రాముఖ్యత పొందిన విషయాలలో ఇది ఒకటి"

ఆల్జీరియా సైన్యాధికారుల తొలగింపు

పారిస్, ఫిబ్రవరి 10

ఇటీవల ఆల్జీరియాలో జరిగిన క్రైంచి వలసదార్ల తిరుగుబాటులో ప్రముఖ పాత్ర వహించిన ఆల్జీరియా ప్రాంతీయ సేనలను, సాయుధ పౌరులను క్రైంచి ప్రభుత్వం నేడు రద్దుచేసింది

దీనితో బాటేఆల్జీరియాలోని ముగ్గురు ప్రముఖ సేనాధిపతులను కూడ పదవీభ్రష్టులను గావించింది

కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియట్ సమావేశం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10

భారత కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ సమావేశం, కేరళ ఎన్నికల అనంతరం పరిస్థితిని పర్యాలోచన చేయడానికి ఫిబ్రవరి 19 వ తేదీన ఇక్కడ జరుగుతుంది ఈ సమావేశానికి శ్రీ నంబూద్రిపాద్, శ్రీ గోవిందన్ నాయర్ గార్లు కాబలసిందిగా సెక్రటేరియట్ ఆహ్వానించినవిషయం పాఠకులకు విదితమే

పార్టీ కేంద్ర కార్యవర్గానికి కేరళ ఎన్నికల గురించి నివేదిక తయారు చేయడమేకాక శ్రీ కృశ్చేవ్ రాక దృష్ట్యా చైనా-భారత సరిహద్దు సమస్య గురించికూడా సెక్రటేరియట్ చర్చిస్తుంది ఖరగపూర్ ఈనెల చివరి భాగంలో పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం అవుతుంది

చైనాను గురించి మరొక అసత్యవార్త

నేపాలీ అధికారుల ఖండన

షిల్లాంగ్, ఫిబ్రవరి 9

కొంతమంది సాయుధ చైనీయులు సాధారణ పౌరుల దుస్తులలో ఇటీవల నేపా (భారత ఈశాన్య సరిహద్దు) ప్రాంతంలోకివచ్చి, కస్తూరీ మృగాల వేట సందర్భంలో కొంత అల్లరి చేశారని కొన్ని పత్రికలు ప్రకటించాయి ఈ వార్త పూర్తిగా అసత్యమని నేపా ప్రభుత్వాధికారులు ఖండించారు

మన దేశానికి పోలెండు రోలింగ్‌మిల్లు

వార్సా, ఫిబ్రవరి 9

ఉక్కు రేకులను, కడ్డీలను తయారుచేసే ఒక కర్మాగారాన్ని పోలెండు భారతదేశానికి సప్లయి చేస్తుంది ఈ కర్మాగారాన్ని ఆగ్రాలో నిర్మిస్తారని పోలెండ్ అధికార వార్తాసంస్థ తెలిపింది

ఈ ఫ్యాక్టరీలో సంవత్సరానికి మొత్తం 30 వేల టన్నుల ఐరుపుగల సామగ్రి ఉత్పత్తి అవుతుంది ఈ కర్మాగారానికి కావలసిన యంత్రభాగాలు సప్లయి మరొక మూడు నాలుగు మాసాల్లో ప్రారంభమవుతుంది

పారశాలలో పిల్లల మూర్ఛ

క్వీలన్, ఫిబ్రవరి 10

ఇక్కడికి 40 మైళ్లు దూరంలోవున్న పునలూరు పాఠశాలలోని 38 మంది బాలికలను (వీరిలో 12 మంది బాలికలు) ఆసుపత్రిలోచేర్చి పరీక్ష చేస్తున్నారు

వీరు నిన్నా, నేడూ పాఠశాలలో ప్రవేశిస్తూనే మూర్ఛపోయారు, కారణమేమో తెలియరావడం లేదు

భ్రాతృసమానమైన మైత్రి ప్రపంచ శాంతికి బలం

సోవియట్-భారత స్నేహ సంబంధాలపై పాలంవిమానాశ్రయంలో కృశ్చేవ్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

"మీరు నా కిచ్చిన ఘనమైన, ఆదరపూర్వకమైన స్వాగతానికి నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు అద్భుతమైన మీ దేశాన్ని మరొకసారి సందర్శించవలసిందిగా భారత ప్రధాని నెహ్రూ ఆహ్వానించినందుకు నేను చాల కృతజ్ఞుణ్ణి" అని పాలం విమానాశ్రయంలో తమ కిచ్చిన బ్రహ్మాండమైన స్వాగతానికి సమాధాన మిస్తూ సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ నేడిక్కడ చెప్పారు

ప్రధాని కృశ్చేవ్ ఇంకా ఇలా అన్నారు

"భారత ప్రజలకూ, ప్రభుత్వానికీ సోవియట్ ప్రజలు, ప్రభుత్వం తరఫున అభినందనలు స్వయంగా అందజేయ గలిగినందుకు నాకెంతో ఆనందంగా వుంది

"నాలుగేండ్లక్రితం ప్రప్రథమంగా నేను భారతభూభాగమీదుగా అడుగిడినప్పుడు భారత, సోవియట్ దేశాలు భాగోళికంగామాత్రే దాదాపు ఇరుగు పొరుగు దేశాలేనని ప్రధాని నెహ్రూ చెప్పారు అప్పటి నుండి ఏమంత కాచ్చు కాలం కూడ గడిచిపోలేదు ఇంత తక్కువకాలంలోనే సోవియట్-భారతదేశాలు రెండూ మన ప్రజల మధ్య భ్రాతృ సమానమైన స్నేహ సంబంధాలను మరింత బలపరచుకొనడంలో ఎంత ముందుకు పోగలిగాయి!

"ఈ రెండు దేశాల మధ్య నున్న దూరం ఏమీ మారకపోయినప్పటికీ అలాంటి దూరభారాలను ఏమీ లెక్కచేయని ఒక మహాశక్తి ఏటేటా అభివృద్ధి గాంచి, మరింత బలోపేతమవుతోంది మన రెండు దేశాల మధ్య సంపూర్ణమైన అవగాహనను సాధించాలనీ, మన ప్రజలమధ్య స్నేహాన్ని సంఘటితపరచి, అభివృద్ధిపరచుటోనాలనేదే ఈచుహాశక్తి ప్రస్తుతం భారత-సోవియట్ దేశాలు పట్టిఇరుగుపొరుగు దేశాలు మాత్రమేకాదనీ, అని మంచి పొరుగును సాధించి, గట్టి స్నేహితులుగా తయారైనాయని చాల సంతృప్తితో చెప్పగలం

"తేదీరంలో ఎప్పుడూ జరుగుతున్నట్లుగానే మంచి పొరుగువారు ఒండురులను చూడకుండా వుండలేరు మన సంబంధాలలో ఇదికూడ యథార్థమే ఇటీవల నా మిత్రులు వొరోషిలోవ్, బుల్గానిన్, ఫుర్త్సేవాలు మీకు అతిథులుగా వచ్చారు మీ నాయకులతో మంచి సంబంధాలు ఏర్పరచుకొని, సంప్రదింపులుజరిపారు ఇప్పుడు నేను కూడ మీ నాయకులను కలుసుకొనగలందులకు చాల సంతోషిస్తున్నాను

మేము యీనాడు మీ దేశాన్ని సందర్శించవచ్చాం అలాగే త్వరలోనే మీదేశ రాజకీయవేత్తలు కూడ మా దేశాన్ని సందర్శించగలరని ఆశిస్తున్నాం వారికక్కడ ఎల్లవేళలా ఆదరపూర్వకమైన ఆహ్వానం లభించుతుంది, భారత నాయకులన, ప్రధాని నెహ్రూను సోవియట్ ప్రజలు ఎంతో ఘనంగా ఎంచుతుంటారు ప్రధాని నెహ్రూకు మన ఉభయ దేశాలమధ్యవుండే స్నేహం యొక్క ప్రాముఖ్యం తెలుసుకనక, సకల జాతులమధ్య శాంతి స్నేహాలను వర్ధిల్ల చేయాలనే ఉత్కృష్ట అభిలాషను వారు గుర్తెరిగి వున్నారుకనుకనే వారంటే మాకు అంత అభిమానత

"ఇటీవలికాలంలో సోవియట్ నాయకులు వివిధదేశాలను సందర్శించుతుండడం మీరు ఎరిగే వున్నారు. అలాగే అనేక దేశాల నాయకులుకూడ సోవియట్ దేశం సందర్శించుతున్నారు మేము యీవిధంగా పరస్పర సంబంధాలను ప్రోత్సహించడానికి కారణం తద్వారా వివిధదేశాల మధ్య సరైన అవగాహనను పెంపొందించి, అంతర్జాతీయ వాతావరణాన్ని పునరుజ్జీవింప జేయగలదనే నమ్మకంతోనే

"అలాగేమరింతప్రత్యేకంగాభారత-సోవియట్ దేశాలనాయకుల పరస్పర సంబంధాలు యీ లక్ష్యానికి హెచ్చుగా తోడ్పడతాయని మేము విశ్వసిస్తున్నాము ఈ సంబంధాలు పెంపొందడంవల్ల ఇప్పటికే మన పరస్పర అవగాహన, స్నేహం వృద్ధిపొందింది రాజకీయ, ఆర్థిక, వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలలో సోవియట్ భారత సహకారాన్ని విస్తృత పరచింది ప్రపంచమంతటా సుస్థిర శాంతి నెలకొనడానికి అంతర్జాతీయ రంగంలో కూడ సోవియట్-భారత సహకారం ప్రత్యేక ప్రాముఖ్యం వహిస్తుంది

"సోవియట్, భారత దేశాలమధ్య సహకారం ఏటేటా వృద్ధిగాంచుతుందనీ, విశ్వశాంతికి తోడ్పడుతుందనీ ఆశిస్తున్నాను

"భారత - సోవియట్ మైత్రి చిర

(మిగతా 4 వ పేజీలో)

గుంటూరులో ఆంధ్రప్రదేశ్ యువజనోత్సవాల ప్రారంభం

ప్రజాజీవితంలో యువకులు నూతనోత్తేజం కల్గించాలని పలువురు ప్రముఖుల ఉద్బోధ

ఆటలపోటీలు, నృత్య, సంగీత, నాటక చిత్రకళా ప్రదర్శనల ఏర్పాటు

గుంటూరు, ఫిబ్రవరి 10

ఆంధ్రప్రదేశ్ యువజనోత్సవాలు నేడిక్కడ ప్రత్యేకంగా నిర్మించిన వీరేశలింగం నగర్‌లో వివిధ జిల్లాలనుండి వచ్చిన ప్రతినిధులతో, చిత్రకళా ప్రదర్శనం, ఆటల పోటీలతో ఉత్సాహభరిత దృశ్యాల మధ్య ప్రారంభమయ్యాయి

ఉదయం, సాయంత్రం వివిధ ఆటల పోటీలు జరిగాయి దాదాపు 50 మంది యువచిత్రకారులు పంపిన 138 చిత్రాలతో ప్రత్యేక భవనంలో చిత్రకళా ప్రదర్శనం ప్రారంభమైంది

రాత్రి 8 గంటలకు మహాకవి గురజాడ దేశభక్తి గేయం పాడిన తర్వాత, ఆంధ్ర విశారద శ్రీ తాపీ ధర్మారావు గారి అధ్యక్షతను యువజనోత్సవ సభ జరిగింది ఆంధ్ర పాయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ శ్రీ రామినేని ఈశ్వరరావు గారు సభను ప్రారంభించారు

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ ఎన్ కృష్ణగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థి యువజన సోదర సోదరీమణులందరినీ సుసంఘటితపరచి, దేశ ఆర్థిక, సాంఘిక సాంస్కృతిక పురోభివృద్ధికి సముచిత పాత్ర నిర్వహించేలా ఈ ఉత్సవాలు చేయగలవని తాము ఆశించుతున్నట్లు తెలియజేశారు ఆంధ్ర ప్రదేశ్‌లోని ముఖ్యపట్టణాల్లో ఒకటైన గుంటూరులో స్టేడియంగానీ బహిరంగ ప్రదర్శనశాలగాని లేకపోయిడే పరిస్థితి ఆంధ్రలోని అన్ని పట్టణాల్లో వుందనీ, యిలాంటి విషయాల్లో విద్యార్థి యువజనోద్యమాలు ప్రత్యేక కృషిసాగించాలనీ అన్నారు ఆంధ్ర ప్రజా జీవితంలో ఒక నూతనోత్తేజం కల్గించడానికి, యువజనుల్లో చైతన్యం కల్గించేందుకు ఈ మహాసభ పునాదులు వేయగలదని ఆశిస్తున్నామన్నారు

శ్రీ రామినేని ఈశ్వరరావుగారు యువజనోత్సవాలను ప్రారంభిస్తూ దేశపునర్నిర్మాణ కార్యక్రమాల్లో ఒక భాగంగా క్రీడారంగానికి అధిక ప్రాముఖ్యం యివ్వాలని అన్నారు వ్యాయామంలో యువకులం తిగిన శ్రద్ధచూపాలనీ, దేహదారుఢ్యం ఉన్నప్పుడే యువకులు దేశస్వాతంత్ర్య పరిరక్షణలోను, పునర్నిర్మాణ కార్యక్రమాల్లోను తమ కంటూ కర్తవ్యాన్ని నిర్వహించగలరని అన్నారు ఆంధ్రదేశంలో స్టేడియములు, క్రీడాస్థలాలు లేనిలోటు ఎంతైనా ఉందనీ, ఈ విషయంలో ఆంధ్ర ప్రభుత్వం తగినంతశ్రద్ధ తీసుకోవాలనీ అన్నారు క్రీడారంగంలో యిప్పటికీ ఆంధ్రకు వేరుగానూ, హైదరాబాదు ప్రాంతానికి వేరుగానూ క్రీడా సంస్థలు ఉండటం శోచనీయమనీ, ఈ అస్వస్థ పరిస్థితి పోయి, ఆంధ్రప్రదేశ్ మొత్తంగా ఉంటేనే క్రీడారంగంలో మన రాష్ట్రం రాణించగలదనీ అన్నారు క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ, టెన్నిస్ వగైరా ఆటలలో మనం ఎంతో వెనుకబడి ఉన్నామనీ, ఈ లోటును భర్తీచేసుకుని భారత క్రీడారంగంలో ఆంధ్రకు ఖ్యాతి సంపాదించాలనీ అన్నారు తొలిసారిగా ఆంధ్రలో జరుగుతున్న యువజనోత్సవాలను ప్రారంభించే గౌరవం తనవంటి క్రీడాకారునికి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు

ఆంధ్ర విశారద శ్రీ తాపీ ధర్మారావుగారు తమఅధ్యక్షోపన్యాసంలో, యువకులు వివిధ రంగాలలో తమ ప్రతిభను చూపి దేశాన్ని ఉన్నత స్థితికి తీసుకురావాలన్నారు అవినీతి, అక్రమ పద్ధతులకు ఒడిగట్టేపాయకత్వాన్ని త్యజించి, దేశసౌభాగ్యం కొరకు కృషిచేసే కొత్తపాయకత్వాన్ని ఎన్నుకొని ముందుకు సాగాలన్నారు శ్రీ ధర్మారావుగారు ఇంకా ఇలా అన్నారు

"యువకులలో కొంతమంది ఉత్సాహంలేక యువక వృద్ధులుగా ఉన్నారు కొంతమంది వృద్ధులైనప్పటికీ ఉత్సాహంగా ఉండేవారూ ఉన్నారు అందువల్ల ఉత్సాహం ప్రధానంగాని వయస్సు ప్రధానం కాదు ఈనాటి యువకుల్లో ఎంతమంది తాము భవిష్యత్ నిర్దేశకులమని భావించి అందుకు అనుగుణంగా ప్రవర్తించుచున్నారు అని చూచినప్పుడు చాలాతక్కువమందేనని చెప్పటానికి విచారంగా ఉంది యువకులు వివిధరంగాల్లో తమ ప్రతిభను చూపి,

(మిగతా 4 వ పేజీలో)

ప్రభుత్వ రంగంలో పరిశ్రమలకు రష్యా చేరు 180 కోట్ల సాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ప్రభుత్వరంగంలో పరిశ్రమల స్థాపనకు సోవియట్ రష్యా ఇవ్వదలచిన రు 180 కోట్ల అప్పును వినియోగించే విషయమై రేపిక్కడ ఉభయదేశాల ప్రతినిధులు ఒక ఒప్పందంపై సంతకాలు చేస్తారు

భారతదేశం తరఫున గనుల, ఉక్కు, ఇంధనశాఖల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్, సోవియట్ తరఫున ఆ దేశ ఆర్థికసంబంధాల కమిటీ అధ్యక్షుడు స్కుచ్‌కోవ్ ఒప్పందంపై సంతకాలు చేస్తారు.

ఈ సహాయం యివ్వడానికి 1959 సెప్టెంబరులో సోవియట్ అంగీకరించింది ఈ సహాయాన్ని వినియోగించే విషయమై అప్పటినుండి ఉభయ ప్రభుత్వాల మధ్య సంప్రతింపులు జరుగుతున్నాయి

ఈ రు 180 కోట్ల సహాయాన్ని ముఖ్యంగా భిలాయ్ ఉక్కు కర్మాగారం ఉత్పత్తిని 10 లక్షల టన్నులనుండి 25 లక్షల టన్నులకు పెంచడానికి, నూనె పరిశ్రమాభివృద్ధికి వినియోగిస్తారు

బొగ్గు పరిశ్రమలకు కావలసిన యంత్రాలు కొనడానికి, ఆయా రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలకు, బీహారులోని బరౌనీలో రెండవ చమురు శుద్ధి కర్మాగారాన్ని ప్రభుత్వ రంగములో నిర్మించడానికి, భారీ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ మొదలైనవాటికి కూడా ఈసహాయాన్ని వినియోగిస్తారు

సోవియట్ యిచ్చే ఈసహాయం వలన మూడవ పంచవర్ష ప్రణాళిక పరిశోధనకు మంచి తోడ్పాటు లభించుతుందని అంటున్నారు సోవియట్ సహాయంతో డ్రిల్లింగ్ యంత్రాలు కొంటారు. భారతీయులకు శిక్షణ యివ్వడానికికూడా వినియోగిస్తారు

అణ్వస్త్ర పరీక్షల సంపూర్ణ నిషేధం

రష్యా పట్టుదల మారలేదని జారాస్కిన్

జెనీవా, ఫిబ్రవరి 9

అణ్వస్త్ర పరీక్షలను నిషేధిస్తే సంపూర్తిగానే నిషేధించాలనీ, దేశపోయినట్లయితే ఆ నిషేధం నిరర్థకమవుతుందనీ సోవియట్ ఇదివరలో వ్యక్తంచేసిన అభిప్రాయం నేటికీ ఏమీ మారలేదని, జెనీవాలో జరుగుతున్న అణ్వస్త్ర పరీక్షల నిషేధం చర్చల సందర్భంలో సోవియట్ ప్రతినిధి సెమియాన్ జారాస్కిన్ నేడు తెలిపారు

చిన్నచిన్న భూగర్భ పరీక్షలకు అవకాశం ఉండేలా పరిమిత నిషేధానికి ఒప్పుకోవలసిందిగా పశ్చిమ రాజ్యాలవారు తనవద్దకు రాయబారం వచ్చారని వెలువడిన వార్తలు నిజంకాదని జారాస్కిన్ అన్నారు

విశాలాంధ్ర
శుక్రవారం 12-2-1960

వికారి సంవత్సర మాఘ
శుద్ధ పూర్ణిమ రా. 10-40
ఆశ్లేష రా 11-12

యూనూ పార్టీ విజయం

బర్మా ఎన్నికల్లో యూనూ పార్టీకి అఖండ విజయం చేకూరింది. యూనూ సోషలిస్టు బౌద్ధమతారాధకుడు కూడాను. కొన్ని అభివృద్ధికర భావాలకు ప్రతిబింబంగా వున్నందున బర్మాలో యూనూ పలుకుబడి కలిగిన వ్యక్తిగా తయారై గతంలో అధికారానికి వచ్చారు కాని ఆసియా దేశాల్లో అధికారానికి వచ్చిన అనేకమంది జాతీయోద్యమ నాయకుల వలెనే ఈయనకూడా ఆశయాలకు దూరమైన ఆచరణ ననుసరిస్తూ వచ్చారు అంతేగాదు బౌద్ధమత ప్రభావం వల్లనో ఏమో ఒకటి రెండు క్లిష్టసమయాల్లో అధికారాన్ని వదలి అస్త్ర సన్యాసం కూడా చేశారు. అభివృద్ధి నిరోధక శక్తులకు అవకాశం యిచ్చారు

అప్పుడపుడూ శ్రీ జయప్రకాశ నారాయణ పండిత నెహ్రూలు, ప్రధాన మంత్రిత్వం వదిలిపెట్టి పార్టీని బాగుచేసుకోమని సలహా యిస్తూంటారు దేశాన్ని ఇంతకంటె పురోగమనానికి తీసుకురావాలనే భావం కాదు ఆ తలంపుకు వెళుతున్న అర్థం ఆ విషయం ఆయనకు ఆయూబ్ ఖాన్‌తో వున్న సాంగత్యమే విదితం చేస్తోంది.

1956 లో యూనూ స్వయంగా తట్టిగాని, లేక జె పి వంటివారు సలహా ననుసరించి గాని పార్టీ పునర్నిర్మాణంకోసం పదవీ విరమణ చేశారు తిరిగి ప్రధాని పదవిస్వీకరించే సరికి పార్టీ పునర్నిర్మాణం కావడం కంటె ఎక్కువగా విచ్ఛిన్నం అయింది అభివృద్ధి నిరోధక శక్తులు మరింతపుంజుకున్నాయి అంతకు పూర్వం ప్రధాన మంత్రిగానున్న యూ బా స్వే అభివృద్ధి నిరోధక మురానుండి 1958 లో ఆయన అధికారానికి సవాల్ వచ్చింది ఆ దశలో కమ్యూనిస్టులు తదితర ప్రజాస్వామిక శక్తులు యూనూకు అండగా నిలిచారు పార్లమెంటులోనిజాతీయైక్యసంఘటన పక్షం తనకున్న బలాన్ని యూనూకు అనుకూలంగా నిలిపి ఆయనపై వచ్చిన విశ్వాస రాహిత్యతీర్మానాన్ని ఓడించడానికితోడ్పడింది బర్మా కమ్యూనిస్టుపార్టీతో రాజీపడి, ఆ పార్టీని చట్టసమ్మతంగా గుర్తించి అభివృద్ధి నిరోధక శక్తులను పూర్తిగా ఓడించవలసిన కర్తవ్యం ఆనాడు యూనూపై వుంది.

కాని యూనూ ఆ బాధ్యతను నిర్వహించడంలో విఫలుడయ్యారు మరొకసారి పదవీ పరిత్యాగంచేసి, స్వహస్తాలతో సేనాధిపతికి అధికారాన్ని స్వాధీనం చేశారు

నెవిన్ సేనాని ప్రధాన మంత్రి పదవిని స్వీకరించి నిరుడు జరపవలసిన ఎన్నికలను ఈ ఏటికి వాయిదా వేశారు ఈ లోగా ఆయన ప్రభుత్వం కమ్యూనిస్టులపై పెద్ద దాడులు జరిపింది యూ బాస్వే పార్టీక అనుకూలంగా, యూనూ పార్టీకి వ్యతిరేకంగా ప్రభుత్వం పక్షపాతవైఖరి ననుసరిస్తోందని యూనూయే ప్రకటించారు

ఏమైనా ఎన్నికలు జరక్క తప్పలేదు ఒకవైపు కమ్యూనిస్టుపార్టీ నిషేధంలో వుంది దాడులకు గురవుతూ వున్నది మరోవైపు ఎన్నికలు జరిగాయి ఈ సందర్భంలో బర్మా ప్రజలు యూనూ పార్టీ యెడల మరొకసారి విశ్వాసాన్ని వెల్లడించి, అభివృద్ధి నిరోధకయు బాస్వే మురాను ఓడించారు

యూనూ రెండు సమయాల్లో బాధ్యతను విస్మరించినా ప్రజలు విస్మరించలేదు బర్మాలో సైనిక నియంతృత్వం పునాది వేసుకోకుండా ప్రజాస్వామిక విధానానికి మరొక అవకాశం దొరికింది. అంటే అది యూనూ ఘనత కాదు అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా యూనూ పూగిసలాడినా ప్రజలు పూగిసలాడలేదు ఆయన సైనిక పరిపాలనకు అధికారాన్ని హస్తగతం చేసినా ప్రజలు మళ్ళీ దాన్ని లాక్కొని యూనూ చేత బెడుతున్నారు

యూనూ రాజకీయంగా మరికొంత దిగజారి అవకాశవాదంతో బర్మాను బౌద్ధమత రాజ్యంగా రూపొందిస్తానని ఎన్నికల్లో వాగ్దానం చేశారు. ఆ విధంగా కొన్ని ఓట్లు సంపాదించి యుండవచ్చు కాని అందువల్లే కరుడుగట్టిన అభివృద్ధి నిరోధక శక్తులు ఓడిపోయాయనడం వాస్తవంకాదు. ఆ విధానం అమలుజరపడానికి పూనుకుంటే అది బర్మాలోని ప్రజాస్వామిక శక్తులను మళ్ళీ విచ్ఛిన్నం చేయడానికే తోడవుతుంది

ఇప్పటికైనా యూనూ ప్రజాభీష్టాన్ని పాటించి తన బాధ్యతను నిర్వహిస్తారా అనేదే ప్రశ్న బర్మా రాజకీయాల్లో ఫాసిస్టు వ్యతిరేకపోరాటం నాటి నుండీ ఒక ముఖ్యశక్తిగావున్న కమ్యూనిస్టుపార్టీని గుర్తించి సఖ్యతతో ప్రజాస్వామిక శక్తులను కూడగట్టి, శాంతి, జాతీయ పునర్నిర్మాణం ప్రాతిపదికగా బర్మా పురోగమనానికి తోడ్పడతారా అనేదే సమస్య ఈ అవకాశాన్నికూడా యూనూ జారవిడిచిన పక్షంలో చరిత్ర ఆయనను క్షమించదు

అంధ్రలో ఎరువుల ఫ్యాక్టరీ

కేంద్రం వాటాలను తీసుకోదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

తాము నెలకొల్పుతున్న ఎరువుల ఫాక్టరీకి కేంద్రం కూడా పెట్టుబడి పెట్టితే తాము సంతోషించగలమని ఆంధ్రప్రభుత్వం అభిప్రాయం వెలిబుచ్చిందనీ, అయితే పెట్టుబడి పెట్టాలని గట్టిగా కోరివుండలేదని నేడు రాజ్యసభలో వాణిజ్య, పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీష్‌చంద్ర తెలియజేశారు

శ్రీమతి సీతాయుద్ధవీర్ అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు చెపుతూ, ఆంధ్ర ప్రభుత్వం నెలకొల్పే ఎరువుల ఫ్యాక్టరీలో వాటాలు తీసుకొనే ఉద్దేశ్యం కేంద్ర ప్రభుత్వానికి లేదని తెలిపారు

హైద్రాబాదులో గ్లయిడర్ కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

హైద్రాబాద్‌కు 7 మైళ్ళదూరంలో ఒక 'గ్లయిడర్ ఆశ్రయం' స్థాపించనున్నామని పౌర విమానశాఖ ఉపమంత్రి శ్రీ అహమ్మద్ మొహిద్దీన్ నేడు లోక్‌సభలో వెల్లడించారు

భాషలు బోధించే యంత్రోపాధ్యాయ

మాస్కో, ఫిబ్రవరి 10

విదేశీ భాషలను బోధించే యంత్రాన్ని ఒక దానిని సోవియట్ శాస్త్రజ్ఞులు తయారుచేశారు ఈ యంత్రం ఒక్క సమాచారం యివ్వడమేగాక విద్యార్థులు వాక్పూర్వకంగాను, వ్రాతపూర్వకంగాను యిచ్చే సమాధానాలనుకూడా మామూలు ఉపాధ్యాయునివలెనే దిద్దిపెడుతుంది ఈ విషయాన్ని సోవియట్ వార్తా సంస్థ "టాస్" నేడు తెలిపింది

ఇదొక ఎలక్ట్రానిక్ యంత్రం ఇది విద్యార్థుల తప్పులను కనిపెట్టి, లెక్కించి పెట్టడమేగాక సరైన సమాధానాన్ని విద్యార్థులు సరిగా అవగాహన చేసుకొనేవరకు పునశ్చరణ చేస్తుంది అంతేగాక ఆ విద్యార్థులకుండే మామూలు ఉపాధ్యాయులకు తమ విద్యార్థుల విద్యాభ్యాసం ఎంతవరకు అభివృద్ధి చెందిందోకూడా చెబుతుంది

ఈ యంత్రాన్ని తయారుచేసిన శాస్త్రజ్ఞులు విద్యార్థులకు విదేశీభాషల ఉచ్చారణల తీరును బోధింపజేసే పనిలో కృషిచేస్తున్నారు

విశ్వవిద్యాలయ బోధనాభాష

శ్రీ సుబ్రహ్మణ్యం అభిప్రాయం

మదురై, ఫిబ్రవరి 9

తమిళ భాషలో విజ్ఞానశాస్త్ర గ్రంథాల రచనా, పరిశోధనా గ్రంథాల రచనా జరిగి అభివృద్ధి శాలాలంటే, మద్రాసు రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో బోధనాభాషగా తమిళాన్ని ప్రవేశపెట్టడం అత్యవసరమని మద్రాసురాష్ట్రవిద్యాశాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు ఉన్నత విద్యాబోధన ఇంగ్లీషులోనే జరుగుతూ ఉంటే ఇక ఆ ఊబిలోనుంచి బయటపడలేమని ఆయన మదురైలో ఒక కాలేజీలో ప్రసంగిస్తూ అన్నారు

'ఉన్నతాధికార వర్గాలలో విపరీత లంచగొండితనం

ట్రిబ్యునల్ ద్వారా దర్యాప్తు జరపడం అవసరమని

రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ఉన్నతాధికారవర్గాల్లో సాగుతున్న లంచగొండితనాన్ని గురించి దర్యాప్తు జరపడానికి ఒక ట్రిబ్యూనల్‌ను నియమించాలన్న మాజీ ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ సూచనను ప్రధానమంత్రి అమలుపరచడం అవసరమని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త కోరారు.

ఇంతకు ముందు మంత్రివర్గంలో తనకు సహచరుడుగా వుండి, అత్యంత నిజాయితీపరుడని ప్రఖ్యాతి గాంచిన శ్రీ దేశముఖ్‌లాంటి వ్యక్తి ఇలాంటి సూచనచేసినప్పుడు ప్రధాని నెహ్రూ వెనువెంటనే వొప్పుకొని వుండవలసిందని కూడా శ్రీ భూపేష్ అన్నారు

పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై నేడు రాజ్యసభలో చర్చ ప్రారంభమైంది

రాష్ట్రపతి ప్రసంగానికి కృతజ్ఞతను తెలిపే తీర్మానాన్ని కాంగ్రెసు సభ్యుడు శ్రీ జనపత్‌రాయి ప్రతిపాదించారు దానిని బలపరుస్తూ లాజీ లఖుషీ మాట్లాడారు

ఆ తరువాత శ్రీ భూపేష్‌గుప్త ప్రసంగిస్తూ యిలా అన్నారు

సింహళ ప్రధాని బండారు నాయకే హత్య విషయమై రాష్ట్రపతి వెలిబుచ్చిన అభిప్రాయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను అభివృద్ధి నిరోధకశక్తులు తమ హంచంలను నెరవేర్చుకొనడానికి ఎంతవరకైనా వెళ్ళగలవో మనకిది బోధపరుస్తోంది ఇది మనదేశానికి కూడా ఒక హెచ్చరికగా తీసుకోవడం అవసరం

బొంబాయిరాష్ట్ర విభజనకు ఎట్టకేలకు ప్రభుత్వం నిర్ణయించినందుకు శ్రీ భూపేష్‌గుప్త తన హర్షాన్ని వెలిబుచ్చారు ఇంతకు ముందు నిర్ణయమైన అక్రమాన్ని బయ్యుచేసి విజయం సాధించుకున్నందుకు గుజరాతీ, మహారాష్ట్ర ప్రజలకు ఆయన తన జేజేలను తెలిపారు కేంద్రప్రభుత్వ న్యాయకులు 1956 లోనే ఈ విపత్తును ప్రదర్శించి వుంటే, 126 గురు బొంబాయి, అహమ్మదాబాద్ ప్రదేశాల్లో బలి కావలసిన అవసరం లేకుండా పోయేదని కూడా ఆయనన్నారు

దేశముఖ్ సూచన

ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరచుకోవలసిన అవసరాన్నిగురించి రాష్ట్రపతి తనప్రసంగంలో ప్రస్తావించిన విషయాన్నిగురించి శ్రీభూపేష్‌గుప్తమాట్లాడుతూ మాజీ ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ ఇటీవల పత్రికలో చేసిన వ్యాఖ్యలను ఉదహరించారు

ప్రభుత్వ ఉన్నత వర్గాల్లోనే అవినీతి, లంచగొండితనం వున్నదని తనకు చాలా నమ్మకంగా వార్తలు తెలియవచ్చినవని శ్రీ దేశముఖ్ చెప్పారు అందువలన అందుకు సంబంధించిన కేసులపై నిష్పాక్షికమైన దర్యాప్తును జరిపించేందుకు ఒక ట్రిబ్యునల్‌ను నియమించాలని ప్రధాన మంత్రికి ఆయన సూచించారు తనసమాచారాన్ని ట్రిబ్యునల్ ముందు ఉంచగలనని కూడా ఆయన తెలిపారు ఈ పరిస్థితుల్లో ట్రిబ్యునల్‌ను నియమించడానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతున్నదో నాకు బోధపడటంలేదు

ఏదోఒక రాజకీయ ప్రయోజనంతో కమ్యూనిస్టుపార్టీ క్రింది అంతస్థును పూర్తిగా దెబ్బకొట్టాలన్నదే మధ్య తరగతులను ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను, భూమిపై రోజు రోజుకూ పెరుగుతున్న ఒత్తిడిని తొలగించకపోతే (ఇవే నేటి ప్రధాన ఆర్థిక సమస్యలు) కమ్యూనిస్టుపార్టీ 1965 లో రెండో అంతస్థులో ప్రవేశిస్తుంది".

'ఈస్టరన్ ఎకానమిస్టు'

బిర్లాపత్రిక "ఈస్టరన్ ఎకానమిస్ట్" "కేరళలో తీర్పు" అనే శీర్షికలో వ్రాసిన సంపాదకీయవ్యాసంలో ఇలా పేర్కొన్నది

"127 స్థానాలున్న కేరళ శాసన సభలో 94 స్థానాలు గెల్చుకొని కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, ముస్లీలీగు కూటమి, అఖండ విజయం సంపాదించిందని, ఎన్నికల ఫలితాలుచూడగానే ఎవరికైనా తట్టేభావం

అయితే ప్రతి నియోజకవర్గంలోను ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో లోతుగా పరిశీలించవలసి వున్నప్పటికీ, ఈ ఎన్నికలను గురించి వినబడుతున్న అనేక అభిప్రాయాలు పూర్తిగా తప్పనీ, వాటిని సరిదిద్దకపోతే, ప్రమాదభరితమయిన ఆత్మసంతృప్తికి దారితీస్తాయని వున్నప్పటికీ చెప్పివేయవచ్చు

ఓట్లుసుబట్టి చూస్తే ప్రజాతంత్రపార్టీలు, ముఖ్యంగా కాంగ్రెసుపార్టీలు ఆత్మసంతృప్తి చెందవలసిన కారణం కనుపించదు కేరళలో ఈసారి అన్నిటికన్న పెద్దపార్టీ కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు పార్టీ ఈ ఎన్నికల్లో మునుపు పోటీ చేసినన్ని సీట్లకు పోటీ చేసివుండినా, ఒడంబడిక ఫలితంగా కాంగ్రెసుపార్టీ ఈసారి పోటీ చేసిన సీట్లలో దానికి వచ్చే ఓట్లు చీలిపోయివుండేవి ఎన్నికల ఒడంబడికలు లేకుండా కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీలు రెండూ అన్ని సీట్లకూ పోటీ చేసివుంటే, ఫలితాలు 1957 ఎన్నికల నాటికన్నా భిన్నంగా వుండేవికావు మరి, ఎవరు ఎవరిపరంగా తీర్పుచెప్పినట్లు?"

పార్టీల ఎన్నికల ఒడంబడిక అనే ఎత్తుగడవల్ల కాంగ్రెసు కూటమి గెలుపొందినదనే వాదన సరియైనదయితే, కమ్యూనిస్టులను అధికారంలోనికి రాకుండా చేయడానికి ఈ కూటమి కొనసాగడం అవసరం

కాబట్టి ఈ ఎన్నికలలో ప్రజలిచ్చిన తీర్పునుచూచి పరమానందం చెందవలసిన పనిలేదు కేరళ ప్రజలు కమ్యూనిజాన్ని త్రోసిపుచ్చారనేది నిజంకాదు ప్రజాతంత్ర పార్టీలకే అనుకూలంగా తీర్పిచ్చారనేదీ నిజంకాదు"

శ్రీ దేశముఖ్ ఈ ప్రతిపాదన చేయలేదు ఇంక ఆయన నిజాయితీని, చిత్తశుద్ధిని పరిశీలించుదామంటే, ఆయన యింతకుముందు కేంద్ర మంత్రివర్గంలోవున్నవ్యక్తే ఆయన నిజాయితీ విషయంలో దేశంలో ఎవ్వరికీ ఎలాంటి సందేహంలేదు ఉన్నత వర్గాల్లోనే లంచగొండితనం ప్రబలిందని అలాంటివ్యక్తి స్వయంగా చెప్పినప్పుడు దర్యాప్తు జరిపించడానికి ప్రధానమంత్రి వెంటనే అంగీకరించి వుండవలసింది కాని జరిగిందేమిటి? లంచగొండితనం ఆరోపించబడినవారి పేర్లు కావాలని ప్రధాన మంత్రి కోరారు విచారణ జరపటానికి ట్రిబ్యునల్ వేయకముందు వారి పేర్లను యివ్వడానికి శ్రీ దేశముఖ్ నిరాకరించారు

పరిపాలన వ్యవస్థలో నైతికస్థాయి పడిపోకముందే ప్రధాన మంత్రి ట్రిబ్యూనల్‌ను నియమించి లంచగొండితనాన్ని నిర్మూలించడానికి పూనుకోవడం అవసరం దేశముఖ్ చేసిన సూచన న్యాయమైనదని దేశమంతా ఎలుగెత్తి చాటుతోంది వెంటనే మంత్రివర్గ సమావేశాన్ని జరిపి తమ మాజీసహచరుడు చేసిన సూచనను అంగీకరించి విశాల హృదయాన్ని ప్రదర్శించాలి నిన్న మొన్నటివరకూ మంత్రివర్గంలో మీకు సహచరుడుగా వున్న వ్యక్తి ఇలాంటి తీవ్రమైన ఆరోపణ చేసినప్పుడు బహిరంగవిచారణకు మీరు నిలబడటం అవసరం కాని అలాంటి దృక్పథం మీలో లోపించింది సమస్యను ఏదో ఒక విధంగా దద్దుబాటు చేసి తప్పించుకోవాలని చూస్తున్నారు

భారత-చైనా వివాదం

ఆ తరువాత శ్రీ భూపేష్‌గుప్త భారత-చైనా సరిహద్దు వివాదాన్ని గురించి ప్రస్తావించి యిలా అన్నారు

ఈ వివాదంలో ఉభయదేశాలపైఖరి స్పష్టమైనది గాబట్టి యింకా యిద్దరు ప్రధానమంత్రులు కలుసుకొని మాట్లాడటం అవసరం దూరంగా వుండి ఉత్తర ప్రత్యుత్తరాలతో కాలం గడపడం వలన ప్రయోజనం వుండదు ఉభయ ప్రధానుల సమావేశం వాతావరణంలో కొంత మార్పును తేగలదు సంతృప్తికరమైన పరిష్కారానికి అది దోహదం కాగలదు

కేరళ ఎన్నికలనుగురించి శ్రీ గుప్త ప్రస్తావించి యిలా అన్నారు

రాజకీయాల్లో మతం ప్రవేశించింది కేథలిక్ చర్చి అధిపతులు తమ ఆజ్ఞలద్వారా వోటర్లనునిర్బంధించారు చచ్చిపోయిందనుకున్న ముస్లీంలీగు లాంటి సంస్థకు తిరిగి జీవంపోశారు మనదేశంలో లౌకిక ప్రజాస్వామ్యం పట్టిల్లాలంటే ఎన్నికల్లో మతాధిపతులు వోటర్లకు ఆజ్ఞలు జారీచేయకుండా ప్రభుత్వం జాగ్రత్తతీసుకోవడం అవసరం

దేశ ఆర్థిక పరిస్థితి

ఇంక మనదేశఆర్థిక పరిస్థితిని గురించి రామ్మనోహర్ లోహియాకు విరుద్ధమైన చిత్రాన్ని యిచ్చారు ఆహారం కొరత హెచ్చుగా వుంది తిండిగింజల ధరలు పెరుగుతున్నాయి వాటిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం కనిపించడంలేదు బ్లాక్ మార్కెట్టును నిర్మూలించే యోచనలేదు వ్యవసాయ సంస్కరణలను ప్రవేశపెట్టి పేదలకు భూములను పంచే కార్యక్రమాన్ని ప్రభుత్వం తన ప్రధాన కర్తవ్యంగా తీసుకోవడం అవసరం

తృతీయ ప్రణాళికా కాలంలో మనం ప్రవేశించబోతున్నప్పటికీ ద్వితీయప్రణాళిక ప్రారంభంనాటికంటే నిరుద్యోగసమస్య నేడు తీవ్రతరమైంది తృతీయ ప్రణాళికలో భారీ పరిశ్రమలకు ప్రాధాన్యతనివ్వరులసిందే అయితే సామాన్యప్రజలకు ఆర్థిక భారం హెచ్చుకుండా వుండాలి ప్రణాళికకు అవసరమైన డబ్బును ధనికులనుండే హెచ్చుగా సేకరించాలి పబ్లిక్ రంగాన్ని విస్తరింపజేయడం అవసరం బ్యాంకులను, బొగ్గుగనులను జాతీయం చేయాలి

మిశ్రమ ఆర్థికవిధానం పేరుతో బిర్లాలకు, తాతాలకు ప్రభుత్వం సహాయపడరాదు మనదేశ ప్రయోజనాలకు విరుద్ధంగావుండే పద్ధతిలో శ్రీ మొరార్జీ దేశాయి అమెరికా పెట్టుబడులను ఆహ్వానించుతున్నారు అలా జరగకుండా జాగ్రత్తపడాలి

ప్రజాసోషలిస్టుసభ్యుడు శ్రీ గంగాశరణ్ సిన్హా మాట్లాడుతూ, లంచగొండికేసుల దర్యాప్తుకు ట్రిబ్యూనల్‌ను నియమించాలన్న ప్రతిపాదనను బలపరిచారు ఆ ప్రతిపాదనకు వెనకనున్న ప్రజాభిప్రాయాన్ని రాష్ట్రపతి గమనించక పోవడం విచారకరమన్నారు

వైశ్యవారు ఆక్రమించుకొన్న ప్రదేశాన్నుండి వైదొలగిన తరువాతనే వారితో సంప్రతింపులకు సిద్ధపడాలని కూడా శ్రీసిన్హా అన్నారు

ధరల పెరుగుదలను అరికట్టేందుకు ఏమి చర్యలను తీసుకొంటున్నారో రాష్ట్రపతి పేర్కొనకపోవడం ఏమీ బాగుండలేదన్నారు

శ్రీ యస్ డి పాటిల్ (కాంగ్రెస్ బొంబాయి) ప్రభుత్వం అనుసరించుతున్న వ్యవసాయ విధానం బాగుండలేదన్నారు

తృతీయ ప్రణాళికలోనైనా వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యత యివ్వకపోతే, దేశంలో ఆహార కొరతను తీర్చలేకున్నారు అలాగే నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకున్నారు

సరిహద్దులో చైనావారిఅతిక్రమణల దృష్ట్యా దేశప్రజలంతా త్యాగం చేసి, కష్టపడి పనిచేయడం అవసరమన్నారు

కాంగ్రెసు సభ్యుడు శ్రీ శీలభద్ర యాజీ (బీహార్) మాట్లాడుతూ పేకమీషన్ సిఫార్సులను బలపరచారు

లంచగొండితనం కేసుల విచారణకు ట్రిబ్యూనల్‌ను నియమించాలన్న ప్రతిపాదనలను గురించి ఆయన ప్రస్తావించి పరిపాలనా వ్యవస్థలోని అన్ని దశల్లోనూ జాగ్రత్త తీసుకొనే కమిటీలు వున్నాయి గాబట్టి యిప్పుడు చేరే ట్రిబ్యూనల్‌ను నియమించవలసిన అవసరంలేదన్నారు

శనివారం సెలవు సమస్య

ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోబోదని లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

నెలలో కడపటి శనివారం తప్ప మిగతా శనివారాలన్నీ పూర్తి పనిరోజులుగా పరిగణించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం పునః పరిశీలించబోదని లోక్‌సభలో ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు ఆర్థిక ఉపమంత్రి శ్రీ భగత్ సమాధానమిచ్చారు

ఈ నిర్ణయంవల్ల కేంద్ర ప్రభుత్వోద్యోగుల్లో తీవ్రమయిన ఆందోళన వ్యాపించినదనీ, కాబట్టి ప్రభుత్వం ఉద్యోగులతో ఈ సమస్య చర్చించి తమ నిర్ణయాన్ని పునఃపరిశీలన చేస్తుందా అని శ్రీ బెనర్జీ ప్రశ్నించారు

శ్రీ వాజ్‌పాయి ఇటవల ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ కేంద్ర ప్రభుత్వోద్యోగులకు చేసిన విజ్ఞప్తిద్వారా వేతనాలసంఘ సిఫార్సులపై నిర్ణయాలు తీసుకొనేముందు ఉద్యోగుల సంఘాలతో సమాలోచనలు జరపటానికై వాటి ప్రతినిధులను ఆహ్వానిస్తారా?

అలా ఆహ్వానించడం అవసరమని తానునుకోవడంలేదని శ్రీ భగత్ సమాధానమిచ్చారు ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు వేతనాల సంఘానికి తమ అభిప్రాయాలు లోగడ వెల్లడించారనీ, అవన్నీ ప్రభుత్వం ముందున్నవనీ అన్నారు ప్రభుత్వం తుది నిర్ణయం చేసేముందు వీటిని దృష్టిలో పెట్టుకుంటుందని అన్నారు

దీనిపై పలువురు సభ్యులు అనుబంధ ప్రశ్నలువేయడానికిలేవగానే, వేతనాల సంఘ నివేదిక సభ యీరోజు సాయంత్రమూ, రేపు చర్చించనున్నది కాబట్టి అప్పుడా సమస్యపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించగలచ్చునన్నారు

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి గురువారం ఉదయం ఢిల్లీ నుండి బొంబాయికి చేరుకొన్నారు

కేరళలో కమ్యూనిస్టుపార్టీ బలం

ధేబర్ చెప్పే కారణాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

కేరళ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ మునుపటికన్నా ఎక్కువట్లు సంపాదించడానికి కారణాలు, "ఆ పార్టీ కొన్ని కీలకస్థానాలను చేజిక్కించుకోవడం, వారికి అపారమయిన డబ్బూ మోటారుకార్లూ, కార్యకర్తలూ వుండడమే" అని కాంగ్రెసు మాజీఅధ్యక్షుడన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు

"కేరళలో కమ్యూనిస్టులు అధికారంలోనికి వస్తూనే కొన్ని కీలకమయిన స్థానాలు చేజిక్కించుకొన్నారు

క్రింది ప్రభుత్వోద్యోగులనూ, రవాణా కార్మికులను, గీత కార్మికుల సహకార సంఘాలనూ, ఉపాధ్యాయులను వారు తమవలలో వేసుకొన్నారు అధ్యక్షపాలన ఏర్పడిన తరువాతకూడ కమ్యూనిస్టుపార్టీని ఈ స్థానాల నుండి తొలగించడం సాధ్యం కాలేదు

కేరళలో ప్రజాస్వామ్యం నెలకొని వుండాలంటే ప్రస్తుత ప్రజాతంత్రపార్టీల ఐక్యత కొనసాగేటట్లు చేయడమొక్కటే మార్గం"

కేరళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్ శంకర్ మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీకి వున్నంతమంద కార్యకర్తలు కాంగ్రెసుకు లేరన్నారు కాంగ్రెసు సరియైన మార్గంలో నడిస్తే క్రింది వర్గాలలో కమ్యూనిస్టులను బలపరిచే వారి నందరిని కూడ గట్టుకోగలదన్నారు

కేంద్ర ప్రభుత్వ తాత్కాలికోద్యోగాలు

నూటికి 80 ఖాయపరుస్తూ ప్రభుత్వం ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

కేంద్ర ప్రభుత్వంలోని అన్ని పర్మనెంటు శాఖల్లోని అన్ని గ్రేడ్లలోనూ, తరగతుల్లోనూ 1959 మార్చి 1 వ తేదీనాటికి 8 సంవత్సరాల నుండి వున్న తాత్కాలిక ఉద్యోగాలలో 80 శాతం వరకు ఖాయం ఉద్యోగాలుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ ఉత్తర్వు పర్యుపాపులకు, పారిశ్రామిక సంస్థలకు అన్వయించదు

ఈ ఉద్యోగాలు ఖాయంచేయడం అవసరమని ఆయా మంత్రిత్వశాఖాధిపతులు విచారణ జరిపి తేల్చుకోవలసి వుంటుంది కూడా

వేతనాల సంఘ సిఫార్సులపై ప్రభుత్వం తీసుకొన్న చర్యలనుగూర్చి శ్రీ వాజ్‌పాయి అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పుతూ ఆర్థిక ఉపమంత్రి శ్రీ బి ఆర్ భగత్ ఈ విషయం వెల్లడించారు

ఏయే శాఖలో ఎన్నిఖాయం ఉద్యోగాలు అవసరమో, త్వరగా నిర్ణయించి, ఆ తరువాత అన్ని తరగతుల ఉద్యోగాలలోనూ తాత్కాలికోద్యోగుల నియమకత్వం ఉండేలా చూడాలని వేతనాల సంఘం సిఫార్సుచేసింది శ్రీ భగత్ ఈ విషయమై ఒక ప్రకటనను లోక్‌సభకు నేడందజేశారు

పెద్ద యోగ్యతలున్న శాస్త్రజ్ఞులు, రాష్ట్రపతి పేర్కొనకపోవడం ఏమీ బాగుండలేదన్నారు

శ్రీ యస్ డి పాటిల్ (కాంగ్రెస్ బొంబాయి) ప్రభుత్వం అనుసరించుతున్న వ్యవసాయ విధానం బాగుండలేదన్నారు

తృతీయ ప్రణాళికలోనైనా వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యత యివ్వకపోతే, దేశంలో ఆహార కొరతను తీర్చలేకున్నారు అలాగే నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకున్నారు

సరిహద్దులో చైనావారిఅతిక్రమణల దృష్ట్యా దేశప్రజలంతా త్యాగం చేసి, కష్టపడి పనిచేయడం అవసరమన్నారు

కాంగ్రెసు సభ్యుడు శ్రీ శీలభద్ర యాజీ (బీహార్) మాట్లాడుతూ పేకమీషన్ సిఫార్సులను బలపరచారు

లంచగొండితనం కేసుల విచారణకు ట్రిబ్యూనల్‌ను నియమించాలన్న ప్రతిపాదనలను గురించి ఆయన ప్రస్తావించి పరిపాలనా వ్యవస్థలోని అన్ని దశల్లోనూ జాగ్రత్త తీసుకొనే కమిటీలు వున్నాయి గాబట్టి యిప్పుడు చేరే ట్రిబ్యూనల్‌ను నియమించవలసిన అవసరంలేదన్నారు

సాంకేతిక నిపుణులను 35 సంవత్సరాల వయస్సులో ప్రభుత్వోద్యోగాల్లోకి తీసుకొన్నప్పుడు వారుకంట్రిబ్యూటరీ ప్రావిడెంటుఫండు పథకాన్ని కోరుకొంటే పింఛన్ పద్ధతికి బదులు దాన్నే అమలుజరపవచ్చునని వేతనాల సంఘం చేసిన సిఫార్సులనుకూడ ప్రభుత్వం ఆమోదించినదని మంత్రి వెల్లడించారు

కాకిరాయి ఎగుమతి

భారతదేశంనుంచి క్రమేపీ హెచ్చుతున్న వైనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

భారతదేశంనుంచి కాకిరాయి ఎగుమతి క్రమేపీ పెరుగుతోంది 1951-52 లో 28 లక్షల టన్నులు ఎగుమతి అయితే, 1958-59 లో అది 28 9 లక్షల టన్నులవరకూ పెరిగింది

1957-62 సంవత్సరాలమధ్య జపానుమనదేశంనుంచి 72 లక్షల టన్నులు కొనడానికి ఒడంబడిక చేసుకొంది జపాన్‌తర్వాత మనదేశంలో ఎక్కువగా కాకిరాయి కొనేది జెకోస్లోవేకియా పీరు 1955-56 లో 8 లక్షల టన్నులు కొంటే, ఇప్పుడు పది లక్షల దాకా కొంటున్నారు జెకోస్లోవియాతరవాత తర్వాత భారతదేశమే ఎక్కువ కాకిరాయిసప్లయిచేస్తోంది ఇటలీ, యుగోస్లావియా, పోలెండు, తూర్పు జర్మనీ, హంగరీ, రుమేనియాలు కూడా మనదేశంనుంచి కాకిరాయికొంటున్నాయి

మనదేశంలో 2200 కోట్ల టన్నుల కాకిరాయి గనులున్నట్లు అంచనా ప్రపంచం మొత్తంమీదకలబాంట్లో ఇదినాలుగోవంతు ఏ ఒక్క దేశంలోనూ ఇంతఎక్కువగా కాకిరాయినిల్వలేదని కూడా అంటున్నారు

సోవియట్‌లో చైనా శాస్త్రవేత్తలు

మాస్కో, ఫిబ్రవరి 10

ఒక "సహకార కార్యక్రమాన్ని" తయారు చేసుకోడానికి చైనా శాస్త్రజ్ఞుల ప్రతినిధివర్గం మాస్కో వచ్చిందని నేడు "టాస్" తెలిపింది వీరు చైనా, స

టెండరు నోటీసు

చిత్తూరుజిల్లా పలమనేరు సమీపమున గవర్నమెంటు లైవ్‌స్టాక్ ఫారం సూపరింటెండెంట్, సదరుఫారమునకు పశుగ్రాసము, దాణా వగైరా 1-4-60 నుండి 31-3-61 వరకు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లను 5-3-60 వ తేదీ సాయంత్రం 2 గం వరకు కోరుచున్నారు

టెండరు వేయదలచినవారు దరఖాస్తు ఫారము, ఇతర వివరములను, సదరు ఫారం సూపరింటెండెంటు ఆఫీసునుండి రూ 5-10 నయాపైసలు డబ్బు రూపమునగాని, మణియార్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును టెండరు ఫారముయొక్క డబ్బు ఏ పరిస్థితులలోనైనను వాపసు యివ్వబడదు మరియు సదరు టెండరు ఫారము మరియొకరికి చెల్లనేరవు

(సం) పి క్రిష్ణారెడ్డి,
సూపరింటెండెంటు,
గవర్నమెంటు లైవ్ స్టాక్ ఫారం

వేలం నోటీసు

ముర్రాజాతికి చెందిన మొత్తం 75 (డెబ్బైఐదు) గేదెలు, దున్నపోతులు, చిన్నదూడలు మరియు 8 పనిచేయు ఒంగోలు ఎద్దులు, ఒక ఒంగోలు ఆవు, ఒక చిన్నదూడ 1960 వ సంవత్సరము ఫిబ్రవరి నెల 28 వ తేదీన పగలు 10 గంటలనుండి విశాఖపట్టణం డైరీఫారం, హనుమంతవాక, ఆవరణలో వేలము వేయబడును వేలములో పాడదలచిన వారు రు 200/- లు (రెండువందలు మాత్రం) ధరావత్తు చెల్లించవలయును వేలములో గెలుపొందని వారికి యీ డబ్బు వేలం ముగిసిన వెంటనే యిచ్చివేయబడును గెలుపొందినవారు విలువను వెంటనే చెల్లించి పశువులను వెంటనే తీసికొని పోవలయును కారణము తెలుపకయే పశువుల యొక్క వేలమును రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని సూపరింటెండెంటుగారికి హక్కు కలదు

సూపరింటెండెంటు, గవర్నమెంటు
డైరీఫారం, హనుమంతవాక,
విశాఖ పట్టణం

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా, చింతలదేవి సమీపమున గవర్నమెంటు లైవ్ స్టాకు ఫారం సూపరింటెండెంటు, సదరు ఫారమునకు పశుగ్రాసము, దాణా వగైరా 1-4-60 నుండి 31-3-61 వరకు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లను 29-2-60 తేదీ సాయంత్రం 4-30 వరకు కోరుచున్నారు

టెండరు వేయదలచినవారు దరఖాస్తుఫారం, ఇతర వివరములను సదరు ఫారం, సూపరింటెండెంటు ఆఫీసునుండి రూ 5-10 నయాపైసలు డబ్బురూపమునగాని మనియార్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును టెండరు ఫారముయొక్క డబ్బు ఎట్టి పరిస్థితులలోనైనను వాపసు యివ్వబడదు మరియు సదరు టెండరు ఫారములు మరియొకరికి చెల్లనేరవు

సూపరింటెండెంటు,
గవర్నమెంటు లైవ్ స్టాకు ఫారం
చింతలదేవి - నెల్లూరుజిల్లా
కావలి తాలూకా

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరునోటీసు

"పశ్చిమ గోదావరి జిల్లాలో మొగదండి దుర్దయకోట మురుగునీటి కాలువ త్రవ్వుటకు" ఈ క్రింద నుదహరించిన రీచులకు వేరు వేరుగా సీలువేసిన టెండర్లు ది 11-3-60 న సాయంకాలం గం॥ 4 వరకు శ్రీ ధవళేశ్వరం సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీయరు వారిచే వారి కార్యాలయమున నందు తీసుకొనబడును ధరావత్తు సొమ్ము వగైరాలు ఈ క్రింద నుదహరించడమైనది

మొదటి రీచి 0/0 నుండి 1/0 వరకు, రెండవ రీచి 1/0 నుండి 2/0 వరకు, మూడవ రీచి 2/0 నుండి 3/0 వరకు, నాలుగవ రీచి 3/0 నుండి 4/0 వరకు

1 ధరావత్తుసొమ్ము రెవిన్యూ డిపాజిట్టులకు కట్టుటకు (ఒక్కొక్క రీచికి) రు 1700/-

2 టెండరుఫారంఖరీదు (అమ్మకపు పన్నుతో సహా) సూపరింటెండింగు ఇంజనీయరువారి ఆఫీసునందు కట్టవలయును ఏ పరిస్థితులలోనూ సొమ్ము వాపసు కాబడదు రు 5-10 నయాపైసలు (ఒక్కొక్క రీచికి)

3 కాంట్రాక్టు ఫారం - కె 2

4 టెండరు ఫారములు అమ్మబడే తేదీ 25-2-1960

పైన చెప్పిన డబ్బుకట్టి సూపరింటెండింగ్ యింజనీయరువారి కార్యాలయపు మేనేజరు వారికి దరఖాస్తు పెట్టినవారికి యివ్వబడును

(సం) కె వి శ్రీనివాసరావు,
సూపరింటెండింగ్ ఇంజనీయరు,
ధవళేశ్వరం సర్కిల్ - 4-2-1960

పెనుకొండ తాలూకాలో క్షామ పరిస్థితులు

శిస్తు రెమిషన్‌తోపాటు, కరువుపనులను కూడా పెట్టించాలని ప్రజానాయకులవిన్నపం

బుక్కపట్టణం, ఫిబ్రవరి 8

అనంతపురంజిల్లా పెనుకొండ తాలూకాలో వర్షాభావంవల్ల పంటలు సరిగా లేవు చరిత్ర ప్రసిద్ధమైన బుక్కపట్నం చెరువుక్రింద వరిపైరు ఎండిపోతున్నది ప్రజలు చాలా ఆందోళన పడుతున్నారు

ఈ విషయాలను పెనుకొండ సబ్‌కలెక్టరుకు తాలూకా రైతుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ వై సత్యనారాయణరెడ్డి, తాలూకాకమ్యూనిస్టు కమిటి కార్యదర్శి శ్రీ ఎస్ కనే నాయక్‌గార్లు విన్నవించారు

కొత్తచెర్వు, బుక్కపట్నం ఫిర్కాలలో మెట్టపంటలు వర్షాభావంవలన పూర్తిగా బొందుపోయినవని, వేరుశనగ పంట చాలచోట్ల 8-4 అణాలకుమించి పండలేదనీ, బుక్కపట్నం చెర్వుక్రింద వేసిన వరిపంట యాభైశాతం పోట్టతోనిలువునా ఎండిపోవడంచేత బుక్కపట్నం ప్రాంతములో యిప్పటికే క్షామ పరిస్థితులు తలెత్తినవని వారు తెలిపారు

బుక్కపట్నం, కొత్తచెర్వుప్రాంతాలకు శిస్తు రెమిషన్ యిప్పించాలని, కరువు పనులు వెంటనే ప్రారంభించనిచో బదనజనం పెద్ద ఎత్తున ఆకలితో అల్లాడిపోగలరని చెప్పారు దానిమీద సబ్‌కలెక్టర్ బుక్కపట్నంలో మకాం వేసి విచారిస్తామన్నారు అలాగే బుక్కపట్నం ఆదిఆంధ్రుల ఇళ్ళవిషయంలో వెంటనే తగు చర్య తీసుకొంటానని, బుక్కపట్నం గ్రామంటుపుస్ లిస్టులో ప్రకటింపబడింది కాబట్టి అక్కడి ఎదలకు యిండ్లపట్టాలు యిచ్చుటకు వీలులేదని చెప్పారు.

పెడనలో చేనేత సహకారసంఘ ప్రతినిధుల కార్యక్రమం

పెడన, ఫిబ్రవరి 9

ఆంధ్రదేశ చేనేత పారిశ్రామికుల సహకారసంఘ ప్రెసిడెంట్ శ్రీ కాశిన బసవరాజు, బిజినెస్ మేనేజరు శ్రీ గజపతిరాయుడు, శ్రీదామెర్ల రమాకాంతరావు (ఎం ఎల్ సి) గార్లు పెడన, కప్పలదొడ్డి ప్రాథమిక చేనేత సొసైటీలను ఈ రోజు సందర్శించారు

శ్రీ రమాకాంతరావుగారి ఇంట్లో జరుగనున్న వివాహ శుభకార్యాల నిమిత్తం చందాలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది

ఈసందర్భంలోనే ఏలూరు-బందరు పట్టణాలను కూడా 8 వ తేదీన సందర్శించినట్లు తెలుస్తున్నది

భీమవరం తాలూకా వీరవాసరంలో విద్యార్థి సంఘం నూతనంగా స్థాపించబడింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

రేడియో

శనివారం, ఫిబ్రవరి 13

విజయవాడ

(357 1 మీ, 840 కిలోసైకిళ్లు)

ఉదయం 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, 6-35 వాద్యసంగీతము, 6-40 భక్తిరంజని వెంకటేశ సుప్రభాతము, 7-0 తె వా, 7-15 రేవతీ రత్నస్వామి, 7-45 హైద్రాబాద్ ఎ వలె, 8-0 ఆం వా, 8-15 హిం వా, మధ్యాహ్నం 12-30 కార్మికులకు (హై 8), 1-0 'వనితావాణి', 1-30 హైద్రాబాద్ ఎ వలె, 1-40 కథానాయి, 1-50 తె వా, 2-0 పిల్లలకు సంగీత శిక్షణ, 2-20 బొమ్మరిల్లు, 3-0 కోళికోడ్‌నుండి ప్రత్యేక కార్యక్రమం, 3-30 ధార్వార్‌నుండి ప్రత్యేక కార్యక్రమం, సాయంత్రం 5-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 గ్రామస్థులకు, 7-0 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 కవయిత్రి సరోజినీదేవి ప్రసంగం, 7-40 హైద్రాబాద్ ఎ వలె, 8-30 రేడియో న్యూస్‌రీల్ (ఆంగ్లమున), 8-40 లలితసంగీతం, 9-0 ఆం వా, 9-15 రమణీయమైన వీణ (రూపకం) రచన వింజమూరి శివరామారావు, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఫి 5), 11-0 సమాప్తి

హైద్రాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉదయం 6-30 సు ప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-0 తె వా, 7-15 విజయవాడ వలె, 7-45 ఆకాశవాణి బృందగానం, 8-0 ఆం వా, 8-15 హిం వా, 8-30 బాలానందం, మధ్యాహ్నం 12-30 కార్మికులకు, 1-0 విజయవాడ వలె, 1-30 ప్రసంగం, 1-40 భక్తిసంగీత్, 1-50 తె వా, 2-0 ఆకాశతాళలక్ష్మి, 2-10 ఉ వా, 2-20 విజయవాడ వలె, 3-0 కోళికోడ్‌నుండి ప్రత్యేక కార్యక్రమం, 3-30 ధార్వార్‌నుండి కథలు, 4-0 వేణువు, సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 'నగరవాణి', 7-0 తె వా, 7-15 ఉర్దూలో కార్యక్రమం, 7-30 విజయవాడ వలె, 7-40 కొరాన్ పఠనం, 8-30 రేడియో న్యూస్‌రీల్ (ఆంగ్లమున), 8-40 విరామసంగీతం, 8-45 'సరోజినీదేవి' రూపకం (ఆంగ్లమున) హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ, 9-0 ఆం వా, 9-15 ఉ వా, 9-30 బడేగులామ్ అలీఖాన్ (ఫి 5), 11-0 సమాప్తి

హైద్రాబాద్ - బి

42 02 మీ (7140 కిలోసైకిళ్లు)

ఉదయం 6-30 సు ప్రభాత్, కార్యక్రమ వివరణ

30 86 మీ (9720 కిలోసైకిళ్లు)

మధ్యాహ్నం 12-30 కార్మికులకు, 2-10 శ్రీ జి హరి, బృందం, 2-20 హైద్రాబాద్ ఎ వలె

30 14 మీ (4988 కిలోసైకిళ్లు)

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 ప్రసంగం (ఫి 5), 7-40 లలితసంగీత కచేరీ, 8 0 హైద్రాబాద్ ఎ వలె, 9-15 హాస్యకల్లరి (ఫి 5), 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-0 సమాప్తి

యువజనోత్సవాలు

13 వ తేదీ కార్యక్రమం

గుంటూరు, ఫిబ్రవరి 11

ఆంధ్రప్రదేశ్ యువజనోత్సవాలలో 13-2-60 శనివారం (రాత్రి 8 గం॥ లకు॥ మద్రాసు ఇండియన్ బాలే సెంటర్ వారిచే నృత్య ప్రదర్శనలు (1) కిష్కింధాలు, (2) హలాలనన్నీ (శ్రీ శ్రీ), (3) శివతాండవం, (4) మోహన మురళి, (5) మానవుడు-చిరంజీవి, (6) ఆనందం అర్ణవమైతే (శ్రీశ్రీ), (7) శాంతి కపోత నృత్యిం, (8) చిత్రాన్జన, (9) జతిస్వరం మొదలయిన 15 ప్రదర్శనలు, మ్యూజిక్ శ్రీ బి గోపాలం అండ్ పార్టీ నృత్య దర్శకత్వం శ్రీ వేణుగోపాల్, తెలంగాణాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రాఘవ రెడ్డి 'సుద్దులు' వుంటాయి

చిత్రకళా ప్రదర్శనం

గుంటూరు, ఫిబ్రవరి 10

ఆంధ్రప్రదేశ్ విద్యార్థియువజనోత్సవాలసందర్భంలో ప్రత్యేక భవనంలో చిత్రకళా ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది 50 మంది యువ చిత్రకారులు, చిత్రకారిణులు తమతమ చిత్రాలను ఈ ప్రదర్శనంలో ప్రదర్శించారు ఇందులో 188 కు పైగా రేఖా చిత్రాలు, తైలవర్ణ చిత్రాలు, వాటర్ కలర్ చిత్రాలు ఉన్నాయి శ్రీ డి వి ప్రసాద్‌గారి చిత్రాలు, శ్రీవి అప్పిరెడ్డిగారిచిత్రాలు, శ్రీ వెల్లటూరి పూర్ణానందకర్మగారి చిత్రాలు, శ్రీ శ్యామసుందరిగారి చిత్రాలు ప్రదర్శనంలో ప్రముఖంగానూ, అందంగానూ ఉన్నాయి హైస్కూలు విద్యార్థులచే వేయబడిన చిత్రాలు కూడా ఉన్నాయి

చేతిపనుల వస్తు ప్రదర్శనంలో శ్రీ వి జయలక్ష్మి (చినవడ్లపూడి, గుంటూరు జిల్లా) గారి అల్లికపనులు, పేపరు కట్టింగులు, ఏలూరునండి శ్రీ కె విశాలక్షిగారు పంపిన డోర్ కర్టన్‌పై ఎంబ్రాయిడరీ కట్స్ చెప్పుకోదగినివి ఉన్నాయి

ప్రదర్శనాన్ని స్త్రీలు, పురుషులు వచ్చి ఎక్కువగా చూస్తున్నారు

ఆటలపోటీలు

ఆంధ్రప్రదేశ్ విద్యార్థియువజనోత్సవాల సందర్భంలో ఈ ఉదయం ఆడిన చెడుగుడు పోటీల్లో ఒంగోలుతాలూకా యూత్‌లీగు (ఎ) పార్టీ శ్రీరాములు మెమోరియల్ (మానికొండ) పైన రియిన్‌బో టీము (మండపాడు) జయబ్రదర్సు (బి) గుంటూరుపైన గెలుపొందాయి

బాడ్‌మింటన్ (డబుల్స్)లో అల్లం బ్రదర్సు (గోరంట్ల) రెల్లియూత్‌లీగుపై గెలుపొందింది (18-29, 29-28, 29-25)

సాయంత్రం జరిగిన పోటీల్లో బ్యాడ్‌మింటన్ (డబుల్స్) లో హరినారాయణ అండ్ పార్టీ (కొరిటిపాడు) శ్రీ తిక్కన మెమోరియల్ క్లబ్ (పాతగుంటూరు)పై గెలుపొందింది (29 8 28 9 29-7)

వాలీబాల్

తాలూకాకంబైన్డ్ టీము (గుంటూరు) పెట్రియల్ టీము పైనా, బి జి యూత్‌లీగు (రంబూరు) వెంకయ్య మెమోరియల్ టీము (అమృతలూరు) టీముపై గెలుపొందినవి

చెడుగుడు జయ బ్రదర్సు (ఎ) సాయిబాబా టీము (గుజ్జనగూళ్ళు) పైనా, యూత్ అండ్ స్టూడెంట్సు టీము (గుంటూరు) నేతాజీ టీము (తుమ్మని) పైన గెలుపొందాయి

మానుకోటలో వ్యవసాయ మంత్రి

మానుకోట, ఫిబ్రవరి 10

ప్రజేశ్ వ్యవసాయ, కార్మికమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు మొన్న ఇక్కడికి వచ్చినసందర్భంలో తాలూకాభూసంరక్షణసమితుల్ని తీర్చుశ్రీ జాసరి వెంకటరాములు, శ్రీ వెంకటేశ్వర్లుగార్లు ఆయనకు ఒక వినతిపత్రం సమర్పించారు

తాలూకాలో పనికిరాని రిజర్వుఫారెస్టుభూములను (సేవ్యానికి యోగ్యమైనవి) బీదలకు పట్టాలివ్వాలని, ఇలాంటి భూములు ఈ తాలూకాలో 20 వేల ఎకరాలవరకు వున్నాయని, వీటిని రిజర్వుఫారెస్టునుండి ఖారీజు చేయాలని కోరారు

దీనిపై మంత్రిగారు సమాధానమిస్తూ తోటిమంత్రికి తెలియజేస్తానని, విచారణ జరిపించుతానని చెప్పారు

తాలూకాలో పేదల సేవ్యంక్రింద వున్న బంచరాయి భూమి వారికే పట్టాలివ్వాలని కోరగా తగు చర్య తీసుకొంటానన్నారు రాజోలుండగ్గరలో ఇనుముకు సంబంధించిన కర్మాగారానికి రెండువేల ఎకరాలు సేకరించే ఆలోచన ఉన్నట్లు సూచించారు

పనికిరాని అడవి భూములు సేవ్యానికి ఇవ్వాలని ఇనగుర్తి, తాళ్ళపూసపల్లి, వెల్దుర్తుడుగు, కేపుముద్రం, రాజోలు, నేరాల మొదలగుగ్రామాల ప్రజలుకూడా విజ్ఞప్తులు సమర్పించారు

గుడివాడ

గుడివాడ ప్రాథమికోపాధ్యాయ సంఘ వార్షికోత్సవం ఈనెల 6వ తేదీన అరుణా టాకీసులో వైభవంగాజరిగింది పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ కోగంటి రాజబాబయ్యచౌదరి గారు అధ్యక్షత వహించారు

గుడివాడలో కవిరాజు వర్ధంతి

గుడివాడ, ఫిబ్రవరి 8

కవిరాజ సాహిత్య విహార తృతీయ వార్షిక మహాసభ ఇటీవల స్థానిక పి యస్ పి మునిసిపల్ హైస్కూలు ఆవరణలో కవికోకిల శ్రీ జి జాషువ అధ్యక్షతను జరిగింది

సభకు పలువురు పండితులు, స్థానిక పట్టణ ప్రముఖులు విచ్చేసిరి శ్రీ సి ఆర్ దాసు ప్రార్థనానంతరం డా॥ టి సుబ్రహ్మణ్యం కవిరాజుగారి ఛాయాచిత్రమునకు పుష్పమాలలతో తమ శ్రద్ధాంజలి సమర్పించిరి శ్రీ కాశానినరసింహారావు పద్యరూపంలో స్వాగత వచనములను పలికిరి

శ్రీ యమ్ సుబ్రహ్మణ్యశాస్త్రి కవిరాజుగారు రచించిన ముఖ్య గ్రంథములలోని కొన్ని పద్యములను చదివిరి

శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య సభను ప్రారంభిస్తూ ఇలా నుడివారు

"సంస్కృతం చదువుకుంటేనే పండితులు అనేభావం కొందరిలో పూర్తిగా నాటుకుపోయింది తెలుగులో పాండిత్యం ఉందా అనే విషయం కొన్ని దుష్కారణములవల్ల ఏర్పడింది ఆ అభిప్రాయమును పారద్రోలి సంస్కృతంలో వలె తెలుగులోకూడా పాండిత్యం వుందని నిరూపించిన మహోన్నత నాయకుడు కవిరాజు అన్నారు

"సత్యదృష్టికి దూరమై అభూతకల్పనలతో నిండివున్న పురాణేతిహాసములతో అమాయక ప్రజలను నమ్మించజూచినవారి సంకుచితభావాలను తన ప్రచార ప్రభావంతోనూ, గ్రంథ రచనలతోనూ కవిరాజు పారద్రోలారు" అన్నారు

అనంతరం సభాధ్యక్షులు శ్రీ జాషువాకవిగారు మాట్లాడుతూ జీవితం పెడమార్గం పట్టినప్పుడు మళ్ళించడానికి పుట్టిన మహాపురుషుడు కవిరాజు అన్నారు ఆయన విప్లవ కవి అనీ, సంఘం మంచిచెడులు వివరించి సంఘోద్ధరణకు దోహదం చేకూర్చేదే కవిత్వంగాని డబ్బు కాశించి స్వార్థం కోసం వ్రాసేది కవిత్వరుసనివింఛుకోదనీ అన్నారు

'విశాలాంధ్ర' సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు గారు మాట్లాడుతూ ఆంధ్ర సాంఘిక జీవితంలో కవిరాజు చాలా మార్పులు తీసుకొచ్చారన్నారు హేతువాదాన్ని వ్యాప్తిలోకి తెచ్చి, మూఢ విశ్వాసాలను పటాపంచలు చేయడానికి కవిరాజుచేసిన కృషి చిరస్మరణీయమన్నారు

శ్రీ కన్నెగంటి వీరభద్రాచార్యులుగారు కవిరాజును గురించిన పద్యాలను చదివి వినిపించారు తరువాత శ్రీయుతులు కోనాడ సూర్యప్రకాశరావు, యం వెంకట కృష్ణయ్య, తుమ్మల గోపాలకృష్ణయ్య, త్రిపురనేని చలపయ్యగార్లు కవిరాజు ప్రతిభనుగూర్చి ప్రసంగించారు

తెనాలిలో కవిరాజుగారి "సూతాశ్రమము" ప్రభుత్వమువారు తీసికొని తద్వారా సాహిత్యప్రచారము చేయవలెననీ, కవిరాజుగారి ప్రతిమలను

ధాన్యంధర పెంచటానికై బ్యాంకు అప్పులతో భూస్వాముల నిల్వలు

ఒక్క నెల్లూరు సహకార కేంద్ర బ్యాంకుకే ధాన్యంపై రు 20 లక్షల అప్పులున్నవట

ఇందుపూరు, ఫిబ్రవరి 8

నెల్లూరుసహకారకేంద్రబ్యాంకులో రూరల్ బ్యాంకులు, లార్జి స్కేలు సొసైటీలు 10 లక్షల రూపాయలవరకు అప్పుదరఖాస్తులు పెట్టియున్నవి జనవరినుండి జిల్లా బ్యాంకి ఎట్రబ్రికీ అప్పులివ్వడం నిలిపింది దీనివల్ల జిల్లాలో అనేక సొసైటీలలోవున్న వేలాది సభ్యులు అప్పులు దొరకక చాలా యిబ్బంది పడుతున్నారు ఇందులో 1400 వరకు సంఘాలు సభ్యత్వం కలిగియున్నాయి

కారణం జిల్లా బ్యాంకికి ధాన్యంపై యిచ్చిన అప్పులు 20 లక్షల రూపాయలు రాలేదని చెప్పుకున్నారు

ధనిక వర్గం ధాన్యంపై అప్పులు తీసుకొని యింకా ధరలు పెరుగుతాయని ధాన్యం అమ్ముటలేదని తెలుస్తున్నది

అందువల్ల చిన్న రైతులు అప్పులు దొరకక యిబ్బంది పడుతున్నారు, మరొక ప్రక్క ధరలు పెరిగి పేద మధ్యతరగతులవారు నలుగుతున్నారు (పి వి)

ప్రభుత్వం, ప్రజలూ వివిధ ముఖ్య కేంద్రాలలో నెలకొల్పవలెననీ మహాసభలో రెండు తీర్మానాలను ఏకగ్రీవంగా చేశారు

శ్రీ సూరపనేని కోదండరావుగారి అభినందనముతో సభముగిసింది

చంద్రగిరి మేళా

చంద్రగిరి, ఫిబ్రవరి 8

చిత్తూరుజిల్లాలో చంద్రగిరి పంచాయతీ సమితి మేళా- వస్తు ప్రదర్శనము ఫిబ్రవరి 5, 6, 7 తేదీలలో తిరుపతి వేంకటేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయబడింది ఆంధ్రప్రదేశ్ గవర్నరు గౌ॥ శ్రీ భీమసేన్ సచార్ 5 వ తేదీన సాయంత్రం మేళా-వస్తు ప్రదర్శనానికి ప్రారంభోత్సవము చేశారు ఈఉత్సవ సందర్భములో పశు ప్రదర్శనము, కుటీర పరిశ్రమల, వస్తు ప్రదర్శనముల, ఆటల పోటీలు, విందు కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి

7 వ తేదీ సాయంత్రం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు శ్రీ యం రామానుజులు నాయుడుగారు బహుమతులు పంచారు

అనంతరం విద్వాన్ శ్రీనివాసులు రెడ్డిగారిచే 'కాళిదాసు చరిత్ర' హరికథ శ్రావ్యంగా చెప్పబడింది హరిదాసుకు పట్టుశాలువ బహూకరించారు

అగిరిపల్లిలో మేళా ఉత్సవాలు

అగిరిపల్లి, ఫిబ్రవరి 8

నూజివీడు పంచాయతీ సమితి ఆధ్వర్యాన అగిరిపల్లిలో మేళా ఉత్సవాలు అతి వైభవంగా జరిగాయి అగిరిపల్లి పంచాయతీ అధ్యక్షులు శ్రీ మాదల వెంకటేశ్వరరావుగారు జెండా ప్రతిష్టాపన చేశారు నూజివీడు పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ మేకా రంగయ్యప్పారావుగారి అధ్యక్షతను ఆర్ డి ఓ శ్రీ అన్నారీగారు ఉత్సవాలను ప్రారంభించారు వ్యవసాయ ప్రదర్శనాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ప్రారంభించారు ఈ సందర్భంలో ఆటల పోటీలు, నాటక, నాటికల పోటీలు, ఎడ్లపరుగు పందెములు నిర్వహింపబడ్డాయి.

శ్రీ మాదల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను 4 వ తేదీన బహిరంగసభ జరిగింది శ్రీ దేవులపల్లి విశ్వనాథం, జిల్లాపల్లిసిటీ ఆఫీసరు శ్రీ భాస్కరరావుగార్లు ఉపన్యసించారు శ్రీ నందూరు వీరభద్రశర్మ పాకయాజి గారు పోటీలలో గెల్చినవారికి బహుమతులు పంచిపెట్టారు

కృష్ణాజిల్లా హోమియో వైద్యుల సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 6

కృష్ణాజిల్లా హోమ్యోపతి వైద్య సంఘ సర్వసభ్య సమావేశము జనవరి 29 వ విజయవాడ దివ్యజ్ఞాన సమాజ భవనములో జరిగింది

ప్రతికంవత్సరము అనుభవముగల 40 సంవత్సరములలోపు వయస్సు గల వారిని రిజిష్టరు చేయవలెననియూ, పరీక్షలకు హాజరైనవారికి అనుభవముతో ముడిబెట్టక పరీక్షలకు కూర్చొనుటకు అనుమతిస్తూ అందు తీర్ణులైనవారిని రిజిస్టరు చేయవలెనని ప్రభుత్వము వారిని కోరుతూ ఒక తీర్మానం చేశారు

రాజమండ్రిలో ఫిబ్రవరి 5 వ తేదీన 5 వ ఫలపుష్ప ప్రదర్శన జరిగింది జిల్లా సమన్వయాధికారి శ్రీ ఎస్ వెంకట్రావుగారు ప్రదర్శనను ప్రారంభించారు

ప. గో జిల్లా వైద్యుల సమావేశం

భీమవరం, ఫిబ్రవరి 6

పశ్చిమగోదావరి జిల్లా హోమియోపతి వైద్యుల మహాసభ భీమవరం తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో మొన్న శ్రీ పల్లా వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను జరిగింది

డాక్టరు శ్రీ గొట్టెముక్కల సుబ్బరాజుగారు (భీమవరం) హోమియోలో పెనిసిలియమ్ నోటేటం (పెనిసిలిన్) అను మందును పరిశోధించి వ్రాసిన గ్రంథమునుగూర్చి చర్చలు, సంప్రతింపులు జరిగినవి వారి కృషిని ఎంతగానో అభినందిస్తూ సభలో తీర్మానించారు

రాజమండ్రిలో మరొక పేపరు మిల్లు, ప్రభుత్వ ప్రెస్సు

నెలకొల్పాలని పట్టణ ప్రెస్‌వర్కర్స్ యూనియన్ వార్షిక మహాసభ అభ్యర్థన

రాజమండ్రి, ఫిబ్రవరి 8

"ఆంధ్రప్రభుత్వ ప్రెస్సును యింకా విస్తృతం చేయాలని ఉద్దేశింపబడుతున్నందువల్ల, పేపరుమిల్లుకూడా కలిగియుండి అన్ని విధాలా అనువైన రాజమండ్రిలో మరొక ప్రభుత్వ ప్రెస్సును పేపరు మిల్లునూ నెలకొల్పవలె"నని ప్రభుత్వాన్ని కోరుతూ రాజమండ్రి పట్టణ ప్రెస్‌వర్కర్సు యూనియన్ తొమ్మిదవ వార్షికమహాసభలో తీర్మానించారు

ఈ మహాసభ ఇన్నీస్‌పేట మునిసిపల్ హయ్యర్ ఎలిమెంటరీ గరల్స్ స్కూలులో మొన్న మధ్యాహ్నం జరిగింది రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ నాయకులు, రాజమండ్రి మునిసిపల్ వైస్-చైర్మన్ శ్రీ జి యస్ బాలాజీదాస్‌గారు అధ్యక్షత వహించారు సమావేశ ప్రారంభంలో శ్రీ పట్టాభి సీతారామయ్య, స్థానిక ప్రెస్‌వర్కర్లు శ్రీ యం తులసి బత్తుల రామయ్య, యార్ళ సుబ్బారావుగార్లకు దండార్పణ అర్పించారు

శ్రీ బాలాజీదాసు గారు మాట్లాడుతూ, ప్రజల విజ్ఞానవంతులు కావాలంటే ప్రెస్ పరిశ్రమ అభివృద్ధి చెందాలనీ, ఈ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు తగిన రక్షణ, వేతనాలు ఉండాలనీ, ప్రెస్ పరిశ్రమాభివృద్ధికి ఒక సాంకేతికవిద్యాలయాన్ని, సాంస్కృతికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందిన రాజమండ్రి పట్టణంలో నెలకొల్పాలనీ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

తరువాతి మాజీ ప్రెస్ వర్కర్, మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ వల్లు సూర్యనారాయణగారు మాట్లాడుతూ, ప్రెస్ కార్మికులు యింకా ఐక్యతను పెంపొందించుకోవాలని ఉద్బోధించారు

ప్రెస్‌వర్కర్సు యూనియన్ మాజీ కార్యదర్శి శ్రీ యం కృష్ణమూర్తిగారు మాట్లాడుతూ, 1961 వ సంవత్సరానికి ప్రెస్‌వర్కర్సు యూనియన్ స్థాపించి 25 ఏళ్ళు నిండుతున్నాయని ఆ సందర్భంలో రజతోత్సవ మహాసభను జరుపదంగా జరుపడానికి కృషి చేయాలని కోరారు

యూనియన్ కార్యదర్శి శ్రీ లంక వెద అప్పారావుగారు కార్యదర్శి నివేదిక, జమాఖర్చుల రిపోర్టును ప్రవేశపెట్టారు

తర్వాత క్రింది తీర్మానాలను ఆమోదించారు

ప్రభుత్వ ప్రింటింగ్ పనులు త్వరితంగా జరిగక ప్రక్క రాష్ట్రాల్లోని ప్రైవేటు ప్రెస్‌లకు పని యిస్తున్నారు వారు సకాలంలో యివ్వలేకపోవుచున్నారు ప్రభుత్వ ప్రెస్‌ను ఇంకా విస్తృతపర్చే ఉద్దేశం ప్రస్తుతానికు లేదు మరో గవర్నమెంటు ప్రెస్‌ను, ఇదివరకే పేపరుమిల్లుకలిగియున్న రాజమండ్రిలో నెలకొల్పి నిరుద్యోగ ప్రెస్ కార్మికులకు పనులు కల్పించవలసిందిగా యీ సభవారు ప్రభుత్వాన్ని కోరుచున్నారు"

"ప్రెస్‌వర్కర్సుకు కూడా జీతాల పెంపుదలగురించి, చట్టాలను అమలు జరుపుటగురించి ఒక త్రైపాక్షిక కమిటీని ప్రభుత్వం నియమించాలని యీ మహాసభ కోరుచున్నది"

"రాజమండ్రిలో వున్న ఆంధ్రా పేపరుమిల్లును అలాగేయుంచి, ఆంధ్రప్రదేశ్ అవసరాలకు సరిపోయే కాగితాన్ని తయారు చేసేటటువంటి మరో పేపరుమిల్లును రాజమండ్రిలోనే ప్రైవేట్ పెట్టబడిదార్లను ప్రోత్సహించిగాని, ప్రభుత్వంగాని నిర్మించాలి పేపరు తయారుకు కావలసిన ముడిపదార్థములు అందుబాటులో వున్నాయి. కనుక ఈ విషయమై వెంటనే పూనుకోవాలని ప్రభుత్వాన్ని యీ సభవారు కోరుచున్నారని"

చౌక డిపోలను స్థాపించాలని మరో తీర్మానం చేశారు

తొలుత స్థానిక కార్మిక సంఘాలకు చెందిన ఇత్తడి వర్కర్స్ యూనియన్, స్పిన్నింగ్ మిల్లు వర్కర్స్‌యూనియన్, అల్యూమినియం, మోటారు వర్కర్స్ యూనియన్, ఆలమూరు, మండపేట ప్రెస్‌వర్కర్సు యూనియన్ బ్రాంచీల ప్రతినిధులు తమ సందేశాలను ఇచ్చారు

తరువాత నూతన సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

అధ్యక్షులు శ్రీ నీలం నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ వల్లు ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ లంక వెదప్పారావు, సహాయ కార్యదర్శులు శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి, శ్రీ లాలగు సూర్యనారాయణగార్లు, సభ్యులు శ్రీయుతులు కర్రి హరిబాబు, ముత్తంగి సత్యనారాయణ, దొడ్డి సింహాద్రి, డి ఆదినారాయణ, బళ్ళా లోవరాజు, దేవాడ అప్పారావుగార్లు

బజారు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 11

(మధ్యాహ్

డాక్టర్ జోసఫ్ ఆత్మహత్యపై ఆందోళన

పార్లమెంటు ఉభయసభల్లో వ్యక్తం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

డాక్టర్ యమ్ టి జోసఫ్ ఆత్మహత్యచేసుకోడానికి దారితీసిన పరిస్థితులను గురించి పార్లమెంటు ఉభయసభల్లోనూ సభ్యులు నేడు ఆందోళన వ్యక్తం చేశారు

డాక్టర్ జోసఫ్ ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధక కేంద్రంలో అధ్యాపకుడు తన కుటుంబాన్ని సుఖపెట్టేందుకు తగిన వేతనం వచ్చే ఉద్యోగం దొరికే అవకాశం ఉండకుండా, తనపై అధికారుల ప్రవర్తన ఫలితంగా ఆటంకాలు కలగడంమూలాన సహించలేక అతను జనవరి అయిదో తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు

కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ యస్ కె పాటిల్ నేడు రాజ్యసభలో అతని ఆత్మహత్యను గురించి వివరాలతో ఒక ప్రకటన చేశారు దానిమీదట, ఆ విషయాన్ని గురించి చర్చించాలనికాంగ్రెసువారూ, ప్రతిపక్షాలవారూకూడా గట్టిగా పట్టుబట్టారు

డాక్టర్ జోసఫ్ ఆత్మహత్య "ఒక దురదృష్టకర ఘటన" అని శ్రీ పాటిల్ తన ప్రకటనలో పేర్కొన్నారు

"వ్యవసాయ పరిశోధన కేంద్రం వెలుపలనుంచి ఉద్యోగాలకోసం ఆయన పెట్టుకున్న దరఖాస్తుల విషయంలో సమర్థించడానికి వీలులేని ఆలస్యాలు జరిగాయి తీయితే, ఆయన తన అవకాశాలను అభివృద్ధి పరచుకోడానికి చేసిన కృషి అందువల్ల అంతగా దెబ్బతినలేదు" అని శ్రీ పాటిల్ తన ప్రకటనలో అన్నారు

ఉన్నతమైన యోగ్యత ఉండి కూడా చాలా నికృష్టమైన వేతనంతో అవస్థపడుతున్నందువల్లా, తన ప్రమోషన్‌కి ప్రభుత్వమే అడ్డుతగలడంవల్లా, కలిగిన నిస్పృహే డాక్టర్ జోసఫ్ ఆత్మహత్యకు కారణమనే అభిప్రాయం ఏర్పడడంవల్ల, ఈవిషయమై దర్యాప్తు జరపి నివేదించవలసిందిగా ప్రభుత్వం వ్యవసాయశాఖ కార్యదర్శి నొకనిని నియోగించిందని శ్రీ పాటిల్ అన్నారు ఆయన ఇంకా ఈ దిగువ విషయాలు తెలిపారు

ఈ ఉపకార్యదర్శి అందజేసిన నివేదికనుబట్టి, తగిన అర్హతలు, మంచి రికార్డుఉన్న సహాయ పరిశోధకులు డాక్టరుజోసఫ్‌కన్నా సీనియర్లుకొందరు ఉండడం కారణంగా అతనిని శాశ్వతంగానైనా ప్రమోట్ చేయగల పరిస్థితిలేదని తేలింది డాక్టర్ జోసఫ్ మామూలు సామర్థ్యాలు కలిగిన వారు మాత్రమే అని కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చాలసార్లు తెలిపింది ఆ కమిషనూ తదితర సెలక్షన్ బోర్డులూ అతనిని సుమారు అయిదు సార్లు పరీక్షించి రెండోతరగతి ఉద్యోగులకు కూడా ఆయన అనర్హుడని తేల్చాయి నిబంధనలకు లోబడి ప్రభుత్వం ఆయనకు కలిగించగల సౌకర్యాలన్నిటినీ కలిగించింది. మంచి ఉద్యోగాలకు ఆయన పెట్టుకున్న దరఖాస్తుల విషయంలో దీర్ఘకాల యాపనలు జరిగిన మాట నిజమే కాని ఆయనకు తన స్థితిగతులను బాగుచేసుకోడానికి జరిపిన కృషికి అదేమీ ఆటంకం కలిగించలేదు

అయితే తక్కిన వారితో పోటీకి నిలబడి మంచి ఉద్యోగం సంపాదించుకోలేక పోవడంతో ఆయనలో నిస్పృహకలిగి చివరకు ఆదురదృష్టకర నిర్ణయానికి దారితీసింది

డాక్టర్ జోసఫ్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలన్న సూచనను ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తూంది

ఈ దుర్ఘటన జరిగిన తరువాత, దరఖాస్తుల విషయంలో ఇక నెప్పుడూ అలాంటి జాప్యం జరక్కుండా ఉండడానికి, వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కట్టుదిట్టాలు చేయడం గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. వేతనాల విషయంలోనూ, ఉన్నతి తరిఫీదుకోసం సెలవుల విషయంలోనూ ఉన్న నిబంధనలను సడలించడం గురించి కూడా ప్రభుత్వం ఇప్పుడు ఆలోచిస్తున్నదని శ్రీపాటిల్ అన్నారు

డాక్టరు జోసఫ్ తుదిలేఖ

ఆత్మహత్య చేసుకోడానికి మూడు రోజుల ముందు డాక్టర్ జోసఫ్ శ్రీ పాటిల్‌కి రాసిన లేఖనుకూడా పాటిల్ ప్రకటనతో జతపరిచారు

"ఆశాభంగంతో నేనీ జాబు రాస్తున్నాను విదేశాల్లో పొందిన పి హెచ్ డి పట్టానికి విలువలేదు ఈ విషాదస్థితికి భారత వ్యవసాయ పరిశోధకసంస్థ అధికారులూ, వ్యవసాయ మంత్రిత్వశాఖలే బాధ్యులు"

భూపేష్ గుప్త విమర్శ

శ్రీ పాటిల్ ప్రకటనను చదవడం పూర్తిఅయిన తరువాత కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త మాట్లాడుతూ, "ప్రభుత్వం చేసినదానిని దారుణంగా సమర్థించుకోవడం తప్ప, ఇది మరొకటి కాదు"ని విమర్శించారు దీనిపై చర్చపెట్టాలని తాను నోటీసు ఇచ్చానన్నారు

కాంగ్రెసు సభ్యుడు దావూద్ అలి మీర్జా మాట్లాడుతూ, ప్రముఖ శాస్త్రవేత్తలూ, పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక విచారణసంఘంచేత సమగ్రమైన దర్యాప్తు జరిపించాలన్నారు

లోక్‌సభలో

ఈ ఉదంతాన్ని గురించి లోక్‌సభలో వివిధపార్టీలకు చెందిన ఇరవై మంది సభ్యులు కలిసి ఒక ప్రశ్న వేశారు ప్రశ్నోత్తరాల సమయం ముగిసేలోగా అది రాకపోయినప్పటికి కొందరు సభ్యుల కోరికపై స్పీకర్ ఆ ప్రశ్నకు అనుమతినిచ్చారు

దానిమీదట వ్యవసాయ ఉపమంత్రి శ్రీ యమ్ వి కృష్ణప్ప, పాటిల్ ప్రకటనలాంటి ప్రకటనే వినిపించారు

ఉపప్రశ్నలు వేయడానికి సభ్యులు అవకాశాల్ని కోరగా, బడ్జెట్‌పై చర్చలో ఈ విషయాన్ని తేవచ్చుననీ, లేదా విడిగా అరగంట చర్చను కోరవచ్చుననీ స్పీకర్ అన్నారు

జైపూర్, ఫిబ్రవరి 10

రాజస్థాన్ మంత్రివర్గాన్ని పెంచాయ ఇంతవరకు ఆరుగురు మంత్రులతో అది మొత్తం దేశంలో చాల చిన్న మంత్రివర్గంగా ఉండేది ఇప్పుడు మంత్రులనూ, ఉపమంత్రులనూ కలిపి మొత్తం పదకొండుమందికి పెంచారు

తేరళ మంత్రివర్గ నిర్మాణం

శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

కేరళ కాంగ్రెసు శాసనసభ నాయకుని ఎన్నిక ఫిబ్రవరి 14వ తేదీన జరిగిన తరువాత మంత్రివర్గంలో ఎవరెవరు ఉండేదీ నిర్ణయం జరుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశం అంతరం శ్రీ సంజీవరెడ్డి ఈప్రకటన చేశారు

అంతకుముందు పి ఎస్ పి నాయకులతో కాంగ్రెస్ నాయకులు చర్చ జరిపారు ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ నాయకుడు ఉండాలా, పి ఎస్ పి నాయకుడు ఉండాలా అన్నదే ప్రధానవివాదంగా ఉందనీ, కాంగ్రెస్ నాయకుడే ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనీ అభిజ్ఞులు అంటున్నారు

కేరళలో కొత్త మంత్రివర్గం ఈ నెల 24న పదవీస్వీకారం చేస్తుందని మంత్రివర్గ నిర్మాణ సమస్యను గూర్చి కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో చర్చించడానికి యిక్కడికి వచ్చిన కేరళ కాంగ్రెసు నాయకులకు విలేకరులకు తెలియజేశారు

ఈలోగా నిన్నరాత్రి ఇక్కడకు వచ్చిన కేరళ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణారావు రాష్ట్రపతిని, ప్రధాన మంత్రిని, హోంమంత్రిని కలుసుకొని మాట్లాడారు

కొత్త మంత్రివర్గానికి నాయకుడెవరనే సమస్యపై అభిప్రాయభేదాలేమైనా పొడసూపాయా అని విలేకరులడిగిన ప్రశ్నకు శ్రీ సంజీవరెడ్డి సమాధానం చెప్పుతూ, "ప్రజాతంత్ర పద్ధతులు కలిసేవుండాలనే దృక్పథంతో మేము సంప్రదింపులు సాఫీగా సాగుతున్నాము" అని అన్నారు

కేరళలో కాంగ్రెసు ప్రసోషలిస్టు పార్టీ, ముస్లింలీగులు కలిసి "సంయుక్త ప్రభుత్వాన్ని" ఏర్పరచాలనే ప్రతిపాదనపై పార్లమెంటరీబోర్డు కొన్ని నిర్ణయాలు తీసుకొన్నదని తెలుస్తున్నది అయితే దీనిపై ప్రసోషలిస్టు పార్టీ, ముస్లింలీగుల అభిప్రాయాలేమిటో తెలుసుకొనేవరకు పార్లమెంటరీబోర్డు ఈ నిర్ణయాలను ప్రకటించదలచుకోలేదు

ఈరోజు జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశంలో శ్రీ నెహ్రూ, హోంమంత్రి శ్రీ పంత్, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ పాల్గొన్నారు

బట్టల ధర పెరుగుదల

పార్లమెంటులో మంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ఇటీవల మాసాల్లో టోకుగానూ, చిల్లరగానూ కూడా బట్టలధర పెరిగినమాట వాస్తవమని వాణిజ్య శాఖమంత్రి శ్రీ ఎన్ కానుంగో నేడు రాజ్యసభలో అంగీకరించారు.

దీనికి శ్రీ కానుంగో చెప్పిన కారణాలిలా (1) భారతదేశపు పత్తి ధర కంటే ఇతరదేశాల పత్తిధర ఎక్కువ కావడం, (2) అధికధరల ఎలవెన్సు యివ్వడం, ఇంకా అనేక కారణాలవలన ఉత్పత్తి ఖర్చులు పెరగడం (3) చట్టా వ్యాపారం

చట్టావ్యాపారం జరగడానికి ప్రధాన కారణాలు గత సంవత్సరం మనదేశంలో పత్తిపంట తక్కువగా ఉండటమే అందు చేత విదేశాల నుండి పత్తిని దిగుమతి చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది ఈ ముడిసరుకు లోపంవలన బట్టల పరిశ్రమలో ఉత్పత్తికి భంగం కలిగే పరిస్థితి రానీయమని ప్రభుత్వం హామీ యిచ్చింది భారతదేశంలో పండే పత్తి కూడా సక్రమంగా పంపకం జరిగేటట్టు ఏర్పాట్లు చేయబడ్డాయి పరిశ్రమాధిపతులతో ప్రభుత్వం సన్నిహిత సంబంధాలు ఉంచుకుంటోంది ధరలను అరికట్టడానికి చట్టావ్యాపారాన్ని నిరోధించడానికి తగు చర్యలు తీసుకుంటోంది

అవసరమైతే బట్టలమీద ధరలు తెలుపుతూ ముద్రలు వేస్తామని కూడా మిల్లు యజమానులు అంటున్నారు ప్రధాన కేంద్రాలలో నూలు సరఫరా వేయడంకోసం తామే ప్రత్యేక దుకాణాలు తెరుస్తామని కూడా అంటున్నారు ఈ చర్యలవలన మార్కెట్ కొంతస్థిరపడుతూంది వచ్చే కొద్ది వారాల్లో ధరలు మరికొంత తగ్గవచ్చు ప్రభుత్వం పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలిస్తోంది

ఆక్రాలో నిరసన

ఆక్రా, ఫిబ్రవరి 9

ఫ్రెంచిప్రభుత్వం త్వరలో సహారా ఎడారిలో జరపబోతున్న అణ్వస్త్ర పరీక్షలను నిరసిస్తూ ఘనా రిపబ్లిక్ రాజధాని ఆక్రానగరంలో వర్తకం చేసే రెండువందలమంది స్త్రీలు నేడొక పెద్ద ప్రదర్శనం చేశారు

భ్రాతృ సమానమైన మైత్రి

(1 వ పేజీ తరువాయి)

కాలం వర్ధిల్లుగాక" అని ప్రధాని కృష్చేవ్ తమ ప్రసంగాన్ని ముగించారు

అంతకుముందు సోవియట్ ప్రధానిని ఆహ్వానిస్తూ రాష్ట్రపతి డా రాజేంద్రప్రసాద్ ఇలా చెప్పారు

"భారత ప్రజలు, ప్రభుత్వం తరఫున, నా తరఫున మీకు స్వాగతమీయగలిగినందుకు నాకెంతో సంతోషంగా వుంది

"నాలుగేండ్లనాడు మిమ్ములను కలిసే భాగ్యం లభించింది అప్పటినుండి వృద్ధి పొందుచున్న పరస్పర సంబంధాలవల్ల పెరిగిన ఆతురతతో తిరిగి మిమ్ములను కలిసే అవకాశం కోసం ఎదురు చూస్తున్నాం మన రెండు దేశాలు మరింత దగ్గరపడ్డాయని చెప్పడానికి సంతోషంగా వుంది ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో మన సహకారం ఫలప్రదమవుతున్నది దీనికంటె మిన్నయైనది అంతర్జాతీయ రంగంలో వివిధ సమస్యలమీద, ప్రత్యేకంగా ప్రపంచ శాంతిని సాధించడంకోసం మనం అనుసరించే ఉమ్మడి వైఖరియే ఈ సందర్భంగా ఇటీవలి కాలంలో మీ నాయకత్వం క్రింద సోవియట్ యూనియన్ వహిస్తున్న పాత్ర ప్రపంచమంతటా హర్షామోదాలను పొందుతున్నదని చెప్పగలను మీరుచేసే యీకృషి జయప్రదం కావాలని నా హృదయపూర్వక శుభాకాంక్షలను అందజేస్తున్నాను

'మున్సిపాలిటీలు కూడా పరిశ్రమలే'

కార్మికుల కోర్కెలను గురించిన వివాదంలో సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

పారిశ్రామిక వివాదచట్టంలోని 'పరిశ్రమ' అనే పదాని కిచ్చిన నిర్వచనం క్రిందికి మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ శాఖలు వస్తాయని సుప్రీంకోర్టు నేడు తీర్పు చెప్పింది.

నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ చేసిన అప్పీలను నిరాకరిస్తూ, పరిశ్రమలనే నిర్వచనం క్రిందికి రానివి కాసన సంస్థలు, న్యాయనిర్వహణ సంస్థలు మాత్రమే అని సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్నారు

సుప్రీంకోర్టు తీర్మానంలో ఇంకా ఇలావుంది

"కార్పొరేషన్ ఒక పబ్లిక్ కంపెనీ లాంటిదే కంపెనీలాగానే ఇదీ పని చేస్తుంది భేదమేమంటే కార్పొరేషన్ తన పనులు మరింత సంతృప్తికరంగా నిర్వహించేందుకు దానికి కాసరీక్యాకొన్ని అధికారాలను దఖలు పరచారు"

నాగపూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు, కార్పొరేషన్ కార్మికులకు మధ్య జీతాలు మొదలగు సమస్యలపై తగాదా ఏర్పడగా, ఆ వివాదాన్ని విచారించిన పారిశ్రామిక న్యాయస్థానం మున్సిపల్ కార్పొరేషన్ కూడ పరిశ్రమ అనీ, అందువల్ల దానిక్రింద వున్న అన్నిశాఖలు పరిశ్రమ నిర్వచనం క్రిందికి వస్తాయనీ తీర్పు చెప్పింగి కార్మికుల జీతాలస్థాయిని మార్చడమే కాక, కార్మికుల కోర్కెలను న్యాయస్థానం ఆమోదించింది దీనిపై బొంబాయి హైకోర్టుకు కార్పొరేషన్ అప్పీలుచేసుకొన్నది కాని బొంబాయి హైకోర్టుకూడ కార్పొరేషన్ వాదన తిరస్కరిస్తూ, కార్పొరేషన్‌లో ఏయే శాఖలు పరిశ్రమలో స్పష్టంగా పేర్కొనవలసిందిగా కేసును మళ్ళీ పారిశ్రామిక న్యాయస్థానానికి పంపించింది

హిరోషిమా బాలబాలికల వినతి

ఫ్రెంచి అణ్వస్త్రపరీక్ష వద్దని

టోకియో, ఫిబ్రవరి 9

మానవచరిత్రలో తొలిసారిగా అణుబాంబు వారబడి లక్షలాది తన ప్రజల్ని ఒక్క గడియలో నష్టపోయినది జపానులోని హిరోషిమా నగరం ఆ నగరంలోనిబాలబాలికలిప్పుడు ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్‌కి, సహారా ఎడారిలో తలపెట్టిన ఫ్రెంచి అణ్వస్త్ర పరీక్షలను మానుకోవలసిందని కోరుతూ ఒక విన్నపం పంపుకున్నారు ఈ బాలబాలికలు ఈ విన్నపాన్ని తయారు చేసి, దానిపై 8,700 సంతకాలను సేకరించారు

జైప్రకాశ్ - ఆయూబ్ ఖాన్ సంభాషణలు

రహస్యమనీ, పార్లమెంటులో ప్రస్తావించడం తగదనీ ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇటీవల కరాచీలో పాక్ నియంత ఆయూబ్‌ఖాన్‌ని ఇంటర్వ్యూ చేసిన విషయం నేడు రాజ్యసభలో ప్రస్తావనకు వచ్చింది

వారిద్దరూ సంభాషణలు జరుపుకున్నప్పుడు కరాచీలోని భారత హైకమీషనర్, ఆయూబ్ ఖాన్ కోరికపై దగ్గరే ఉన్నారని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ డాక్టర్ ఏ యన్ బోసు అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ తెలిపారు

డాక్టర్ బోసు ఆ ఇంటర్వ్యూ ఫలితాన్ని భారత విదేశాంగశాఖకు తెలియజేయడం జరిగిందా? అలా తెలియజేస్తే అందులో అభ్యంతరకరమైన విషయాలేమైనా కనుపించాయా?

ప్రధాని నెహ్రూ ఆ విషయం గురించి ప్రస్తావించడం కాకిష్టంలేదు జనాంతిక ఇంటర్వ్యూలు జరిగినప్పుడు వాటిని గురించి సహజంగా నివేదికలు వస్తుంటాయి అయితే, ఆ నివేదికలను రహస్యంగానే ఉంచవలసి ఉంటుంది

భూపేష్‌గుప్త భారత-పాకిస్తాన్ ఉమ్మడి రక్షణ ప్రతిపాదనను గురించి ఆ ఇంటర్వ్యూలో చర్చ జరిగినట్లు పత్రికల్లో పడింది అక్కడి భారత హైకమీషనర్ పంపిన నివేదిక ఈ వార్తను ధృవపరుస్తున్నదీ లేనిదీ తెలుసుకోవచ్చునా?

శ్రీ జయప్రకాశ్ నారాయణ ఈ విషయాన్ని ఒక పత్రికా గోష్ఠిలో బయటపెట్టడానికి నిరాకరించాడని మాత్రం ఈ ప్రశ్నకు జవాబుగా చెప్పి, శ్రీమతి లక్ష్మీమీనన్ ఊరుకుంది

భారత - పాకిస్తాన్ దేశాలు ఒక రక్షణ ఒడంబడిక చేసుకోవాలని ఆ ఇంటర్వ్యూలో శ్రీ జయప్రకాశ్ నారాయణ ప్రతిపాదించినట్లు పత్రికలలో పడిన విషయాన్ని శ్రీ భూపేష్ గుప్త జ్ఞాపకం చేశారు

ప్రధాని నెహ్రూ శ్రీజయప్రకాశ్ నారాయణ్ మనసులోఉన్న విషయాలను గురించిన ప్రశ్నలకు నేను జవాబు చెప్పజాలను

భూపేష్‌గుప్త శ్రీ జయప్రకాశ్ నారాయణ తన అభిప్రాయాన్ని భారతప్రధానికి తెలియజేశారు

ప్రధాని ఇంటర్వ్యూని గురించి తన అభిప్రాయాన్ని తెలపలేదుగాని, ఈ అంశాన్ని గురించి తెలిపారు

యువజనోత్సవాలు

(1 వ పేజీ తరువాయి)

దేశాన్ని ఔన్నత్యానికి తీసుకు రావాల్సి ఉంది

విద్యార్థులను అపమార్గాల్లో పెట్టి తమకు అనుకూలించే విధంగాపనిచేయించటంవల్ల, తర్వాత వారి జీవితంకూడా అపమార్గంలోనే పోతూవుంది అందువల్ల పెద్దలు చెప్పిన సలహాలను విచక్షణాదృష్టితో చర్చించి ఆచరించటానికి పూనుకోవాలి

అవినీతి, అక్రమ పద్ధతులకు ఒడిగట్టే నాయకత్వాన్ని త్యజించి, దేశ సౌభాగ్యంకోరకు కృషి చేసే కొత్తనాయకత్వాన్ని ఎన్నుకొని ముందుకు పోతారని, తద్వారా ఆంధ్రదేశానికి, భారతదేశానికి కీర్తి తెస్తారని ఆశిస్తూ, ఈ అవకాశం మాకు యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను"

తర్వాత సన్నాహక కమిటీ కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణగారు తమ నివేదికను సమర్పించారు అనేకవిధాల సహాయపడిన దాతలకు ధన్యవాదాలు అర్పించారు యువజనోత్సవాలు జయప్రదంగాజరగాలని ఆశిస్తూ వచ్చినసందేశాలను చదివి వినిపించారు పిమ్మట శ్రీ రామినేని ఈశ్వరరావుగారు తమ నివేదికను సమర్పించారు శ్రీ యన్ వేణుమాధవ్ ఏకపాత్రాభినయంప్రదర్శించారు ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థినులచే 'బతుకమ్మనృత్యం', ప్రజానాట్యమండలి శ్రీ మాచినేని దళంవారిచే జముకులకథ ప్రదర్శించబడ్డాయి

"స్నేహలత"

[తెలుగు మాస పత్రిక]

విజ్ఞానానికి వినోదానికి
వికాసానికి చదవండి!
కమ్మని కథలూ కబుర్లూ
సినిమావార్తలూ ఫోటోలతో
ఆకర్షణీయంగా వెలువడుతోంది!
ఏజన్సీ వివరాలకు:
స్నేహలత ఏలూరు

నేడే చూడండి

విజయవాడ శ్రీ మారుతిలో
రోజూ 3 ఆటలు

కారదాఫిలింస్ హిందీచిత్రం

బస్ కండక్టర్

ప్రేంనాథ్ శ్యామా హెలెన్

నేడే విడుదల

గుంటూరు - నాజ్‌లో

నయా సంసార్స్

వార్‌దిల్ చార్‌రహెన్

రాజకపూర్ మీనాకుమారి
షమ్మీకపూర్, నిమ్మి

శ్రీ శైలరిలీజ్

టెండర్ నోటీస్

మహబూబ్ నగరములోని గొర్రెల పెంపకం కేంద్రం సూపరింటెండెంట్ వారిచే 1960-61 సంవత్సరములో వినియోగించే వస్తువులు సప్లయి చేయుటకై 5-2-1960 సా॥ 4 గంటలకరకు సీలుచేయబడిన టెండర్లు స్వీకరించబడును, టెండరు ఫారములు, ఆయా వస్తువుల మొత్తముల వివరాలు, సదరు సూపరింటెండెంట్ వారినుండి రెండు రూపాయలు పెట్టి 1వ రు 5-10 న పైలు వసూలించి పొందవచ్చును ఈ మొత్తం తిరిగి ఇవ్వబడదు ఈ ఫారములు ఇతరులకు మార్చుకోకూడదు

సూపరింటెండెంట్, మేషాభివృద్ధిశాఖ,
మహబూబ్ నగర్ జిల్లా

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుశాఖ

నెల్లూరు

పని పేరు తిరుపతిలో ఆంధ్ర వెటర్నరీ కాలేజికి, హాస్టలుకు, మరియు హాస్పిటలు భవనములకు ఎలక్ట్రికల్ వైరింగు చేయుట

సూపరింటెండింగ్ ఇంజనీరు గారి ఆఫీసులో 22-2-60 న పైపనికి క్లాసు 2 ఫారములో ఎన్డు టెండర్లు తీసికొనబడును

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు 10-20

టెండరు డాక్యుమెంట్లు కొనుటకు ఆఖరు తేదీ 16-2-60

టెండరుధరావతు రుసుం రు 4000

మీర్ బహీయుద్దిన్ అహమద్‌ఖాన్
సూపరింటెండింగు ఇంజనీరు,
నెల్లూరు సర్కిల్ - నెల్లూరు

తల్లి దండ్రులు చేసిన తప్పుకు నన్ను ద్వేషిస్తారెందుకు?

బి ఆర్ పిలింస్‌వారి హిందీ చిత్రం

ధూల్ - కా - ఫూల్

3 వ వారం

విజయవాడ - శ్రీనివాసమహల్
వైజాగ్ - లీలామహల్
2 వ వారం గుంటూరు - కృష్ణమహల్

—నవయుగ

నవోదయం

నాగమోహిని

సుదర్శన్ రచిత తెలుగు

మాటలు,పాటలు శ్రీశ్రీ + సంగీతం ఎం.రంగారావు + దర్శకత్వం వినోద్‌దేశాయ్



సంపాదకవర్గం కొటారు రామచంద్రరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ బాబూరావు, ఏటుకూరు బలరామమూర్తి, విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు గారి స్వకుంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ.